GOVT. COLLEGE FOR WOMEN (A)
GUNTUR, A.P.

# LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

# LaLit

YEAR: 2023 Quarter:1 ( January-March) Vol: 1 ISSUE: 1
















विद्या प्रशस्यते लोकैः विद्या सर्वत्र गौरवा। विद्यया लभते सर्व विद्वान सर्वत्र पूज्यते।।

# LaLit

(Language & Literature : The e - Magazine)


## EDITORIAL BOARD

**CHAIR PERSON**

DR. V.R. JYOTSNA KUMARI (Principal)

**Magazine Committee Convenor**

Sri. K. Chandrasekhara Rao

**Literary Forum Convenor**

Dr. S. Divija Devi

**<u>Members</u>**

**Dept. of English**

1. Dr. K. Padmaja
2. Smt. M. Vijaya Lakshmi
3. Dr. N. Kutumba Rao
4. Dr. G. Srinivasulu
5. Dr. G. Seshu
6. Dr. P. Anitha
7. Smt. T. Pranayaja

**Dept. of Hindi**

1. Dr. K. Vijaya Kumari

**Dept. of Telugu**

1. Dr. K. Suresh Kumar
2. Dr. V. Bhavani
3. Dr. D. Dhathri Kumari
4. Dr. P. Vijaya Lakshmi

**Dept. of Sanskrit**

1. Dr. Ch. Praveen Kumar

**Dept.of Urdu**

1. Sri Sd. Khadar Bhasha

## Principal's Message



Someone said "You should write because you love the shape of stories and sentences and the creation of different words on a page. Writing comes from reading, and reading is the finest teacher of how to write."

It makes me feel glad that the language departments are bringing out the first issue of a magazine solely meant for publishing the creative endeavors of our students and staff in language and literature. The magazine has got an apt name " La Lit" which is a kind of portmanteau of the two words - Language and Literature. The aim of the magazine is to encourage the students and the staff to write anything they wish to share with others.

One has to read before writing. If we encourage anyone to write, he or she is compelled to read in order to make his or her writing compelling. The magazine will provide the right platform to nurture and showcase the literary talents of the students and staff.

There are many psychological benefits of writing. Jotting down what you think and how you feel is known as ‘expressive writing’ which has therapeutic value. Expressive writing has also been linked to improved mood, well-being, and reduced stress levels for the writer. Research shows that writing about achieving future goals and dreams can make people happier and healthier.

Writing enhances the communication skills of a person. It helps in communicating complex ideas in an effective manner. When a person writes down about the good things in his or life, he or she will start feeling positive and motivated.

On this happy occasion, I congratulate all the staff and students who have worked with passion and dedication to bring out this first issue. I firmly believe that this is the beginning of a great tradition. I hope that the same spirit and enthusiasm will continue for many years to come. Who knows this endeavor of ours is going to lay the foundation for future writers!

Principal



(Dr. V.R. Jyotsna Kumari)

# Editorial

**Greetings!**

"Literature adds to reality, it does not simply describe it. It enriches the necessary competencies that daily life requires and provides; and in this respect, it irrigates the deserts that our lives have already become." **C.S. Lewis**

Literature, its beauty, the serenity that it brings to humans, its artistic values, the societal benefits, psychological advantages have all been discussed time and again throughout the human history. Extending due credit to all these times tested, valuable perceptions it is to be noted that each individual's communication and interaction with literature is as original and unique as one's interaction with the bounteous nature around. Though there are precedents to be followed and guidance of one's predecessors for a wholesome experience of enjoying literature, it is still a very personal and individual experience from which each one of us reaps pleasures, benefits, counsel, inner peace and much more.

The academic institutions, especially at undergraduate level, have been promoters and nurturers of an inclination in young minds towards the artistic and aesthetic aspects of life. Learning, that which is qualitative, is life long and is never limited to classroom. Over the course of human history, it has been evidenced that those who travelled far and wide of the world manifest more efficacy in their learning. Since travelling involves time and, money and hence not so easily affordable, a 'book' is a better option to know and learn about the world. Colleges and universities thus have always emphasized on the invaluable benefits of reading great works of literature complementing their formal study of the chosen subjects.

‘Literary Forum’ of Govt. College for Women (A) has thus taken one step towards creating and nurturing interest in literature as well as promoting creative writing among students. ‘LaLit’ a quarterly e-magazine, captures the creativity of the budding writers among students and provides a platform to record and share their creativity. Faculty too strive towards creating an ambience by sharing the works they have read as well as they have written and thus motivate the youngsters. In this pursuit, the efforts of every single individual are commendable and best wishes are extended for their endeavours.



( Prof. K. Padmaja
Professor of English)




Dr. K. Padmaja (Academic Council Convenor, Professor of English) addressing the Inaugural session of Literary Forum on 21-01-2023

# INDEX


| S.No | Name of the Topic | Name of the Other | Page |
|---|---|---|---|
| 1 | GCW (A) GUNTUR | Dr. Ganta Srinivasulu | 08 |
| 2 | New Eyes | Prof. K. Padmaja | 09 |
| 3 | జాతి జీవన ప్రతిబింబం - జానపద సాహిత్యం | Dr. V. Bhavani | 11 |
| 4 | Escape (Review) | Dr. G. Seshu | 24 |
| 5 | కథ వెనుక కథ | Dr. S. Divija Devi | 27 |
| 6 | నా తోడు నీడా నాన్న | Dr. P. Vijaya Lakshmi | 31 |
| 7 | అమ్మ ఔన్నత్యం | Dr. D. Dhatri Kumari | 34 |
| 8 | **కళాతపస్వి కి అక్షర నీరాజనం** | Smt. P. Vijaya Lakshmi | 36 |
| 9 | कोशेश करने वालों की हार नही होती | Dr. K. Vijaya Kumari | 38 |
| 10 | DISPOSSESSED | Sri K. Chandrasekhara Rao | 39 |
| 11 | ఉగాది | Kum. Pranayini | 42 |
| 12 | విజయం వైపుకు ప్రయాణం | Dr. M. Hanumanta Raju | 44 |
| 13 | Dauntless Spirit | Dr. P. Anitha | 47 |
| 14 | My Teacher | Smt. T. Pranayaja | 49 |
| 15 | Nazeer Poem | Sri Sd. Khadar Bhasha | 50 |
| 16 | నాన్నకై అన్వేషణ | Dr. T. Susheela | 52 |
| 17 | మహిళా నీకు వందనం | Dr. N. Praveena Kumari | 54 |
| 18 | నేస్తం | Dr. V. Naveen Kumar | 55 |
| 19 | మా ఊరి తిరుణాళ్ళు | D. SushmaLatha-I B.Sc(MSCS) | 56 |
| 20 | స్నేహం | Ch. Sudha II B.A(HEP) | 59 |
| 21 | ఒక చిన్న ప్రేమకథ | Sreevani – I B.Com (CA) | 61 |
| 22 | Night Poem | Md. Zaveriya, III B.A(CE) | 62 |
| 23 | నాదేశం - భారత దేశం | యం. కావ్యదీపిక, II B.Sc (FT) | 63 |
| 24 | RAIN IS'NT SAME FOR YOU AND ME | P. Jhansi Rani, I B.A.(SE) | 66 |
| 25 | నాకు నచ్చిన కథ – 'టూత్ ఫెయిరీ' | పి. మణిదీప్తి, II B.Com(G) | 67 |
| 26 | తెలుగు తల్లికి అచ్చుల హారం | Sk. Vasima III B.Sc (BZC) | 70 |
| 27 | 'అమ్మా'యి | V. Mohana Pavani, II B.Sc(MZC). | 71 |
| 28 | అమృత స్వాతంత్ర్యం | V. Dola Sai Ramya, I B.Sc | 72 |

| | | | |
|---|---|---|---|
| 29 | స్వేచ్ఛ | G. Rani, I B. Sc | 74 |
| 30 | మహిళా.....! | V. Naveena I B.Sc (FSZBC) | 77 |
| 31 | Sugali Language | Siva Naga Lakshmi, Sindhu Nanditha, Swetha Bai, SK. Salma, Bhima Bai I B.Sc (BZC). | 78 |
| 32 | Sankranti | T. Sunitha II B.Sc (MSCS) | 83 |
| 33 | Poetry | Ch. Divya Sri | 85 |
| 34 | ఎగురుతుంది మన జెండా | S. Pavani | 86 |
| 35 | స్త్రీ | Swaroopa II B.A. (SHT) | 87 |
| 36 | సింగినాదం జీలకర్ర | U. Bala Jyothi III B.Com (G) | 88 |
| 37 | कबीर के दोहे में सौंदर्य | Sk. Rizwana III B.Sc(MSCS) | 90 |
| 38 | తెలుగు భాషా సౌందర్యం | S. Gowthami, III B.Com (G) | 92 |
| 39 | పొడుపు కథ | Supriya II B.Com (G) | 93 |
| 40 | నాకు నచ్చిన పద్యం | Indraja II B.Com (G) | 94 |
| 41 | Photo Gallery | | 95 |





Dr.V.R.Jyotsna Kumari, principal, addressing the Inaugural session of Literary Forum on 21-01-202

# GCW (A) GUNTUR

**Dr. Ganta Srinivasulu,**
**MA(Hist), MA(Eng), B.Ed., M.Phil., Ph.D.,**
**Lecturer in English,**
**Govt. College for Women (A), Guntur.**

**G**overnment College for Women (A) Guntur thy name

**C**ommitment thy character, universal thy fame

**W**omen education thy prime, Women empowerment thy aim

**A**utonomy thy strength, fit India thy claim.

**G**lorious thy past, magnificent thy present

**U**nique thy functioning, ample thy infra at present

**N**otable courses thou offer, noteworthy inputs thou provide

**T**alented teachers thou embrace, able leadership thou provide

**U**niversity status thou deserve, research be thy core

**R**ewards prove thy caliber, wish thou be forever at fore.




Dr. G. Srinivasu (Lecturer in English) speaking on how one can find pleasure in using language

**Translation of Devi Priya's "Kotta Kallu" from his collection of poems "Gali Rangu"**

# New Eyes

**Dr. K. Padmaja**
**Professor of English**
**Govt. College for Women (A), Guntur.**

When called
even poetry responds
like my dolly little one, but
even after pleading sleep doesn't bless me
on some nights!

Weeping of some God
is heard deep within
some collapsed fort
is walking rising upwards
some river
dried out long back
is gushing out of the
sand heaps!

The withered and closed
eyes of poet Milton
are blossoming again
in the heaven's garden,

Somewhere in the desert
from some ruined
Masjid walls the prayer
Offered by someone comes
Floating on the forest winds
in the pitch dark
the hoot of derailed train in the
deserted forest that went somersaulting
is hanging being stuck to the
thorns of wild shrub

Tender innocent self sacrifices
from the sacrificial fires of politics
are rising and standing topsy-turvy
becoming questions of burning hibiscus hue
born on some edge of the sky
some unheard and unseen thunderous python
slipped quickly and swiftly
coiling around the globe!

Body like a sparrow's feather
is floating in the air,
slowly and slowly
heart is perching like a peacock's feather
something like sleep is responding now
from a close corner uninvited !

# జాతి జీవన ప్రతిబింబం - జానపద సాహిత్యం

డా. వి. భవాని,
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

## నిర్వచనము:

"సహితస్య అర్థమ్ సాహిత్యమ్" సాహిత్యమనగా సాటి వారి హితమును కోరునది. మన తెలుగు సాహితీ జగత్తులో మహాకావ్యములు వెలసినవి. ప్రబంధములు రూపు దిద్దుకొనినవి, ఎన్నో ప్రక్రియలు తమదైన ప్రత్యేకతలు సంతరించుకొనినవి. తెలుగు సాహిత్యంలో జానపద సాహిత్యం ఒక ముఖ్యమైన స్థానమును ఆక్రమించుకొనినది.

ప్రకృతి ఒడిలో సేదదీరుతూ, విద్యాబుద్ధులు లేనప్పటికీ, ఛందోరీతులను తెలిసికొనలేనప్పటికీ, తమ జీవితంలో జానపద సాహిత్యాన్ని ఒక భాగంగా చేసికొనిన ఎందరో జానపద రచయితలు తెరమరుగుననే వుండిపోయారు. తెలుగులో వ్యవహారిక భాషోద్యమము బాగా ప్రాచుర్యంలోనికి వచ్చిన తరువాత ఈ జానపద వాఙ్మయమునకు ఎక్కువ గుర్తింపు వచ్చినది.

జనపదమనగా గ్రామము, జనపదము నందు నివసించు జనులే జానపదులు "జానపదుల్ పురీజను"లని ఎఱ్ఱన జానపద శబ్దమును గ్రామ వాసులు లేక పల్లె ప్రజలు అను అర్థమున వాడియున్నాడు. ఈ జానపద సాహిత్యము గేయ రూపముననే మనకు ఎక్కువగా లభించుచున్నది. ఈ సాహిత్యము మౌఖిక ప్రచారము తోనే వృద్ధి చెందినది. అక్షర జ్ఞానము లేని పామరులు ఆశువుగా పాడిన పాటలు జానపదసాహిత్యంలో చోటు చేసుకొనినవి. ఈ జానపద గేయ వాఙ్మయమును లోకమునకు పరిచయము చేసినవారు బ్రౌను దొర గారు.

జాతి యొక్క జీవన ప్రతిబింబము జానపదమే. పల్లెటూళ్ళే మన సంప్రదాయమునకు ఆచారవ్యవహారములకు పట్టుగొమ్మలు. ఈ జానపద సాహిత్యంలో స్పృశించని అంశమే లేదు. జానపద గేయములలను శృంగార రసాత్మక గేయములు, ఐతిహాసిక గేయములు, పౌరాణిక

గేయములు, చారిత్రక గేయములు, పారమార్థిక గేయములు, స్త్రీల గేయములు, బాల గేయములు, కరుణరస గేయములుగా చెప్పు కొనవచ్చును.

**పౌరాణిక గేయములు:** రామాయణ, భారత, భాగవతాది పురాణములందలి కథలను ప్రమాణముగా తీసు కొని గేయములు రచింపబడినవి. సంస్కృత మూలములో లేని విషయములు జానపద గేయములలో కన్పించుచున్నవి. రామాయణ కథలకు సంబంధించిన గేయములలో శారద రామాయణము, ధర్మపురి రామాయణము, మోక్షగుండ రామాయణము, చిట్టి రామాయణము, గొబ్బిపాట, అడవి, శాంత, సేతు, గోవింద నామములు ఇవియే కాక రామాయణ కథావస్తుపూర్వకమైన గేయములు కూడా జానపద వాఙ్మయమున మనకు కన్పించుచున్నవి. భారత కథకు సంబంధించిన గేయములను పరిశీలించినట్లయిన నలచరిత్ర, దేవయాని చరిత్ర, సుభద్రాకళ్యాణము. విరాట పర్వము, పద్మవ్యూహము, విశ్వరూపము, భగవద్గీత, శశిరేఖా పరిణయము, గయోపాఖ్యానము, ఉత్తర దక్షిణ గోగ్రహణములు. భాగవతమునకు సంబంధించినవి ప్రహ్లాద చరిత్రము, వామన విజయము, గజేంద్ర మోక్షము, శ్రీకృష్ణజననము, శ్రీ కృష్ణ లీలలు మొదలగునవి.

ఈవిధముగా తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రములైన పౌరాణిక కథలను పామరులు కూడా తేలికగాతెలిసికొనునట్లుగా జానపద సాహిత్యము రూపుదిద్దుకొనినది.

**చారిత్రక గీతములు లేక వీర గీతములు:** తెలుగునాట అన్ని కాలములందునూ వీరులకు కొదువలేదు. స్త్రీలు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే వీరుల కథలను చెప్పి ఉత్తేజపరిచెడివారు. వాస్తవముగా జరిగిన ఒక వీర సంఘటనను చూచియో లేక పెద్దల వలన వినియో భావోద్వేగము కల జానపదుడొకడు దానిని పాటగా కట్టి లయాన్వితముగా పాడియుండ వచ్చును . ఈ పాటలలో అతిశయోక్తులు, అసత్యములు కూడా చోటు చేసుకొనుటకు అవకాశమున్నది .

వీర కథా గానం మన దేశంలో అనాది నుండి వస్తున్న ఆచారంగానే వున్నది. పృథ్వీరాజు యశస్సును నిల్పిన చాంద్ కవి, రాజపుత్ర వీరగీతాన్ని గానం చేసిన భటులూ, మన కాటంరాజు కథను వీరగానం చేసిన గొల్లలు, పల్నాటి వీరకథను గానంచేసే

పిచ్చుగుంట్లూ, బొబ్బిలి పాటకులు అనువంశికంగా ఈపాటలను పాడుచూనే వున్నారు. దేశము పరాయి రాజుల పాలు కాకుండా అనేక సందర్భాలలో ఇటువంటి వీరగాథలు రాజులను ఉత్తేజపరచడంలో ప్రముఖపాత్ర వహించాయనే చెప్పవచ్చును. అటువంటి వానిలో తెలుగులో అతి ప్రాచీనమైన కాటంరాజు కథ, పలనాటి వీరచరిత్ర, బొబ్బిలి కథముఖ్యమైనవి.

కాటమరాజు కథ: తెలుగు వీర కథాసాహిత్యంలో అతి ప్రాచీనమైనది కాటమరాజు కథ తెలుగు నేల మీద పుట్టిన యాదవవీరునికి, చోళరాజైన సిద్ధరాజుకి జరిగిన యుద్ధమే ఈ కథ సారాంశము. కాటమరాజు యాదవరాజు మిక్కిలి పరాక్రమవంతుడు, పెద్దిరాజు యొక్క కుమారుడు. పాలగొండ, నల్లమల మొదలైన పర్వత ప్రాంత అడవులలో గోవులను మేపుకుంటూ వుండేవాడు.

సిద్ధిరాజుకి తమకి గల పాత పగలకు కారణాన్ని కాటమరాజు స్మరించి యుద్ధానికి అనుమతినిచ్చే ఘట్టంలో మరణాసన్నుడైన పోలురాజుకి జరిగిన సంభాషణనిలా తలుచుకొని తన మరిదితో ఇట్లనుచున్నాడు.

నాయుడవినవోయి నా చిన్నమరిది / పాయంచిసంఘుతి పద్మరాఘువుడు

ధర్మయుద్ధము మనకు తద దొరుకునోయనుచు / కారణయుద్ధము కలిగితే కైలాసమనచు / పట్టి పోట్లాడవలె......

అని యుద్ధమునకు నిశ్చయం చేసి పల్లికొండకు అయితన్న చే జాబు పంపాడు. ప్రముఖులందరికీ వర్తమానాన్ని పంపాడు.

సిద్ధిరాజు తరుపున రాయబారం వచ్చిన రాయశృంగావళి అనే భట్టు తన వాదాన్ని యిలా విన్పించాడు.

"బుద్ధి మాలియు బువెర్రి బుద్ధులు పోక / పెద్దరికంతో మాని పెట్టుపుల్లరిని" - అంటాడు.

అతని మాటలలో గొల్లలను చులకనగా మాట్లాడడం విని సహింపలేక కాటంరాజు సభలోని భట్టు ఇలా సమాధానం చెప్పాడు.

మాటమాటకు గొల్ల గొల్లడని యేవు / మురముగా నీభూమి మోసెను గొల్ల

తరిగొండ లాగంగ త్రాడాయొ గొల్ల / వేడుకప్రేపల్లె వెలదులగూడి

కొల్లలాడినవాడు గొల్లతడుకాడే  - అని శ్రీకృష్ణుని గుర్తు చేసి / దేవతలను కూడా

గొల్లలలో చేర్చి కాటమేశ్వరునిట్లు కారులాడితివి.

పరులకెన్నియని బాహుబలుడు / ఇటువంటి రాజు కను యెదుటను నిల్చి

తాబోటు పాటలు తప్పబల్కితిని" ......

అని తన రాజుగా గొప్పతనమును ప్రశంసించి, యుద్ధమునకు కదలి రమ్మని సవాల్ చేశాడు.

కాటమరాజు తరుపున తంబళ బ్రహ్మరుద్రయ్య నాయకత్వం వహించగా సిద్ధిరాజు తరుపున ఖడ్గతిక్కన్న సేనానిగా సిద్ధమయ్యాడు. బ్రహ్మరుద్రయ్య తిక్కనను చూచి బ్రహ్మ హత్యాపాపం అంటుకుంటుందనిపోరు నిలిపివేయగా తిరిగి సైన్యాన్ని సమకూర్చుకోవడానికి నెల్లూరు వెళ్ళిన తిక్కనకు పౌరులిచ్చిన స్వాగతం వ్యంగ్యంగా వుంటుంది.

"ఘనమైన బాణాలు గారెలు గావు / ఆర్చినరికే కత్తులరిసెలుగావు

పూని పొడుచు బల్లేలు పూర్ణకుడుములు గావు / బంటు తనమేవూరు బ్రాహ్మణడేవూరు

చివరికి యుద్ధరంగంలో అందరూ మరణించారు. వర్షాభావ పరిస్థితుల్లో ఈ కాటమరాజు కథను గానం చేయడం వల్ల వర్షాలు పడతాయనే నమ్మకం తెలుగునాట వ్యాప్తి చెందింది . సంతానలేమితో నున్న స్త్రీలు ఈ కాటమ రాజును పూజించడం మొదలుపెట్టారు. ఈ విధంగా కాటమరాజు కథ తెలుగునాట అత్యంత ప్రాచుర్యం పొందింది.

**పలనాటి వీరచరిత్ర:** తెలుగువారు సగర్వంగా చెప్పుకునే వీర కథా కావ్యాలలో శ్రీనాథ మహాకవి సార్వభౌమునిచే రచింపబడిన పలనాటి వీరచరిత్రమొకటి సంస్కృత సమాసాలతో పండిత లోకాన్ని హర్షింపజేసే శ్రీనాథుడు, పిచ్చుకుంటు వారు గానం చేసేందుకు వీలుగా జానపదులను రంజింప చేయడం కోసం అన్ని వర్గాలవారు విని ఆనందించేందుకు వీలుగా విద్యావ్యాప్తి కోసం మంజరీ ద్విపదలో కావ్య రచన చేశాడు.

కార్తవీర్యార్జునుని వంశంలోని వాడైన అనుగురాజు దక్షిణాదికి తరలివచ్చి చందవోలు రాజకుమార్తెను వివాహం చేసుకొని పల్నాటిని పరిపాలించుచున్నాడు. ఆయనకు

నలగామరాజు, నరసింహరాజు, ఝుట్టి రాజు, పెరుమాళ్ళ రాజు, పెదమలిదేవుడు పినమలిదేవుడు, బాల మలిదేవుడు, అనువారలు వేర్వేరు భార్యలయందు జన్మించారు. ఈ సవతి అన్నదమ్ములకు జరిగిన యుద్ధమే పలనాటి వీర చరిత్ర.

అనుగురాజుకి దొడ్డనాయుడు మంత్రి తరువాత అతని కొడుకయిన బ్రహ్మనాయుడు మంత్రి అయ్యాడు. అనుగురాజు అనంతరం నలగాముడు రాజయ్యాడు. నలగాముడు నాగమ్మ చేతిలో కీలుబొమ్మగా మారి సవతి తమ్ములకు రాజ్యమివ్వక కోడిపందేల పేరుతో అడవుల పాలు చేశాడు. అరణ్యవాసానంతరం రాజ్యభాగమివ్వకపోవడం వల్ల పోరు మొదలయ్యింది.

బ్రహ్మనాయుడి కుమారుడు బాలచంద్రుడు. తండ్రి పోరులో నుండగా బాధ్యతలేక బొంగరాలాట ఆడుచుండగా నలుగురు చూచి నవ్వగా తల్లివద్దకు చేరి యుద్ధమునకు సన్నద్ధుడై ఆశీర్వదించమనగా ఆమె అతని భార్య వద్దకు వెళ్ళి వీరతిలకము దిద్దించుకొని వెళ్ళమని ఆశీర్వదించి పంపుతుంది. అప్పటివరకు పతిమొగమైనా చూడని మాంచాల ఆమె తల్లియైన రేఖాంబ చేసిన ఉపదేశముతో పశ్చాత్తాప హృదయుడైన బాలచంద్రునికి కర్తవ్యము ఉపదేశిస్తూ చెప్పిన ఈ వాక్యాలు మణికిరీటాల వంటివి.

రవితేజ సౌందర్య రణరంగధీర / కమల బాంధవ తేజ కరుణాలవాల

వినతాత్మజుని లావు నీకువెస నీకు గలుగు / కృష్ణుని కెనయైన కీర్తి ఘటిల్లు

అలరాజు పగదీర్చు మనుజులతోడ / నాతో బెనగిన నయమేమిలేదు

కడువడి కలనికి కదలుడు మీరు / కులగౌరవము నిల్పు గురు సాహసుండు

శ్రీగిరి లింగంబు, చెన్నకేశవుడు / వరములొసంగగ వర్ధిల్లగలరు

శాత్రవ విజయము సమకూరుమీకు / ఈయాయుధము వడినిచ్చును జయము

కలియుగంబున మీకు ఘనపూజలమరు.

అని మాంచాల కత్తినిచ్చి దీవించి పంపింది. ఈ బలమే బాలచంద్రుణ్ణి చిచ్చరపిడుగువలె రణరంగంలో చెలరేగుటకు ఉపకరించింది. ఈవిధంగా శ్రీనాథ మహాకవి పలనాటి వీరచరిత్రను జానపదవాఙ్మయంలో మనకు అందించినారని చెప్పవచ్చును.

**బొబ్బిలి కథ:** ఆంధ్రదేశంలో వీరగాథల్లో బొబ్బిలికథ కూడా ముఖ్యమైనదే. విజయనగర రాజులకీ బొబ్బిలి వెలమ దొరలకీ వంశక్రమానుగతంగా పగలున్నాయి. ఆంగ్లేయదొర బుస్సీకి లంచమిచ్చి బొబ్బిలి కోట కొట్టించాడు. ఈ యుద్ధంలో బొబ్బిలివారి శౌర్యానికి పరాసు వారు విస్తుపోయారు. రాయబారానికి వచ్చిన ధర్మారావుతో బుస్సీ దుబాసి లక్ష్మయ్య పౌరుషంగా మాట్లాడుతాడు. దానికి కోపంతో ధర్మారాయుడు ఈవిధంగా సమాధానం చెబుతాడు.

ఒకరి పట్టము ఒకరికి కట్టను యెవ్వరి కొడుకయ్య / రాజమహేంద్రము జిల్లాలోనే ఫ్రెంచి దొరగారు / రాజుగారికి బొబ్బిలికోటలు ఫర్మానిచ్చేడే

యేమి ధైర్యము యెక్కడి ధైర్యము ఫ్రెంచి వారికి / పుట్టినచోట చావడానికి బ్రహ్మ వ్రాయలేదు / బొబ్బిలిమీద చావడానికి బ్రహ్మ వ్రాశాడు.

అని క్రూరంగా సమాధానమిస్తాడు. వెలమ దొరలే కాదు వైశ్య స్త్రీలు కూడా యుద్ధం చేసినట్లుగా వర్ణిస్తారు. వైశ్య స్త్రీలు యుద్ధము చేసిన చరిత్ర బొబ్బిలికథలోనే మనము గమనించెదము.

రామారామా అనంతకాలము రాజ్యమేలుతామా.

యుగము జగములున్నంతవరకు ఉండకపోతామా

అని ఒకరినొకరు హెచ్చరించుకుంటూ తెల్లవారిపై తిరగబడ్డారు. మల్లమదేవి విజయరామరాజుతో భ్రాతృప్రేమను కదిలించేలా.......

నల్లగాజులు నల్లపూసలు నాకు నిల్పండి / బొట్టుకాటుక నిలుపుమయ్య, ఓ విజయరామరాజ / పూసపాటి వారిల్లే నాకు పుట్టినిల్లనుకొంటి

పసుపు కుంకుమ నిలుపుమయ్యా విజయరామరాజ / అని ప్రార్థించినది. అయిననూ విజయరామరాజు హృదయము కరుగలేదు..

**అల్లూరి సీతారామరాజు కథ:** మన్యంలో మహారాజులా గౌరవింపబడి మన్యప్రజల కష్టాలు తీర్చడంకోసం అసువులు బాసిన అల్లూరి సీతారామరాజు కథను శ్రీ సుంకర సత్యనారాయణగారు గేయాత్మకంగా రచించారు. సీతారామరాజును పట్టుకోవడం కోసం బ్రిటిషు వారు గ్రామాలను బంధించడం చూచి

ఉడుకెత్తి భగ్గున మండుచు దిగ్గున లేచెను – తందాన / ప్రజలు పడెడి యాబాధ తలచెను

పగతుర జూడడు మృగముల జూడడు / ఖడ్గధారియై కారడవిని బడి

కన్నులనిప్పులు గ్రక్కుచు బోయెడి / ప్రజారక్షకుని రామరాజుని

బిరబిర తుపాకులెత్తి కాల్చిరా పిరికిపందలు / అపుడు సీతారామరాజు

ఆంధ్రదేశమా వందనమిదుగో అందుకోగదవమ్మ / ఆంధ్రులార గైకొనుడు నా

విప్లవాభివందనములు / జలజల కన్నీరొలకబోసె మన తెలుగు దేశమంత.

ఈ విప్లవ కథకి భరతవాక్యం సరియైనదేనని మనకు తోచుచున్నది. ఈవిధంగా జానపద వాఙ్మయంలో వీరగాధలు మనకు యెన్నో కన్పించుచున్నాయి .

**పారమార్థిక గేయములు:** ఈ శాఖకు చెందిన గేయములలో భక్తి, జ్ఞాన, కర్మ మార్గములు మూడింటికి సంబంధించినవి అనేకములున్నాయి . భక్తి గేయములలో శైవవాఙ్మయమునందు దేశీయ పదములకు ప్రాధాన్యతనిచ్చి రచనలు చేసిన వారిలో పాల్కురికి సోమన ఆద్యుడు.

ఆరూఢగద్య పద్యాది ప్రబంధ / పూరిత సంస్కృత భూయిష్ఠరచన

మానుగా సర్వసామాన్యంబుగామి / జానుతెనుగు విశేషము ప్రసన్నతకును.

అని నిశ్చయించి తేటతెనుగున ద్విపద రచింతునని బసవపురాణాన్ని పండితారాధ్య చరిత్రని రచించాడు.. దేశికవిత్వోద్యమానికి శ్రీకారం చుట్టాడు. తెలుగు వాఙ్మయంలో శివకవి యుగమునకొక ప్రత్యేకమైన స్థానమున్నది. వీరి కాలమునందు జానుతెనుగులో రచనలు చేయడం, ఉదాహరణ కావ్యములు, పదకవిత, చరిత్ర, బంధ కవిత్వము, రగడ, గద్యలు, శతకములు మున్నగు అనేక ప్రక్రియలు అచ్చతెనుగులో రచనలు చేయబడినవి.

తరువాతి కాలంలో వేదాంత భక్తిరస ప్రధానమైన రచనలు, కీర్తనలు, తత్త్వాలూ మనకు కన్పించుచున్నాయి . వానిలో హరిభక్తి ప్రతిపాదకమైనవి శివభక్తి ప్రతిపాదకమైనవి అని చెప్పవచ్చును.

భద్రాచలమునకు తహాశీల్దారుగా పనిచేయుచూ రామనామమే జీవనమని "రామదాసు" అను నామమును ధరించిన కంచెర్ల గోపన్న ధన్యుడు. భద్రాద్రి చేరుకుంటూనే "అదిగో భద్రాద్రి గౌతమి యిదిగో చూడండి" అంటూ ఆలయ గోపుర ప్రాకారాదులన్నింటిని వర్ణించి పాటలు వ్రాశాడు. "శ్రీరామనామం మరువాం, మరువాం సిద్ధము యమునకు వెరువాం, వెరువాం" "తక్కువేమి మనకు రాముండొక్కడుండువరకు" అని ధైర్యము వహించి ఆలయ నిర్మాణము పూర్తి చేసినాడు.

గోల్కొండ సైనికులు బందీలుగా పట్టుకొని వెళ్ళునపుడు కూడా "ఏ తీరుగ నను దయచూచెదవో ఇనవంశోత్తమరామా" అనియూ "రక్షింపనిది యేమి రాచకార్యము పుట్టె రామచంద్రా, నన్ను రక్షింపకున్నను రక్షకులెవరింక రామచంద్రా" అని ప్రశ్నిస్తాడు..

భక్తితో తన్మయుడై రామస్మరణ దీక్షాపరుడయిన రామదాసు బాధలకు తాళలేక మానవ స్వభావంతో రామునికి తాను చేసిన కైంకర్యమంతా వివరించి "ఎవడబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేవు రామచంద్రా! అని ఈ దెబ్బలకోర్వలేక తిట్టితినయ్యా రామచంద్రా" ! అని క్షమార్పణ వేడుకుంటాడు.

కడపజిల్లా నేల కొండపల్లిలో జన్మించిన తాళ్ళపాక అన్నమయ్య కూడా తనదైన శైలిలో శ్రీ వెంకటేశ్వరునిపై సంకీర్తనలను వ్రాశాడు.

"అదిగో అల్లదిగో శ్రీ హరివాసము" అనియు "తందనానాపురే తందనాన భళా", "కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు" అనియు అమ్మవారిమీద "పిడికిట తలంబ్రాల పెళ్ళికూతురు" అని వాడుకభాషలోని పదములతోనే దేవదేవుని కీర్తించి మెప్పించినాడు.

**స్త్రీల పాటలు:** ఈ స్త్రీల పాటలను రామాయణ కథాత్మకములు, భారత కథాత్మకములు, భాగవత కథాత్మకములు సంసారికములుగా విభజించవచ్చును.

**రామాయణ కథాత్మక గేయములు:** రాముల వారు అలకవహించినపుడు అతివలందరు హాస్యమాడే సమయము నందు

"గుర్రము లేదని యేలలిగినావూ గుడ్డి కుక్కానెక్కి లేచి రావయ్యా

పల్లకీ లేదని యేలలిగినావు పందిపిల్లానెక్కి లేచి రావయ్యా .."

పురాణ నాయికలలో కోడలు అత్తమామలకు ఉపచారాలు చేస్తారని తాము రోజు ఆచరించే పనులను సీతమ్మ వారికి ఆపాదించి సీత అత్తమామల సేవలతో భర్త వద్దకు వెళ్ళడంలో ఆలస్యమైనదని రామచంద్రుడు

గడియవేసికొని తల్పంపై శయనిస్తాడు. కొత్తకోడలైన సీత / మామ దశరథులకు మడతలందిచ్చి / సుమిత్ర కైకలకు సురటీలు వేసి / పరగ కౌసల్యకూ పాన్పులబరచి / మజ్జనంబులు జేసి పసుపులు పూసి

తాను అలంకరించుకొని శయ్యాగారానికి వస్తుంది. అప్పుడు ఆమెకీ శ్రీరాముడికి రసవంతమైన సంవాదం నడుస్తుంది.

"నిలుచుండ పాదాలుచేతులూ నొచ్చే / దంతంపు తలుపులూ తియ్యవోయినాథా.....

కరుణించి దీస్తివా కాళ్ళకడనయినా / మరచి ఒక నిద్రయినా శరణందిపోదు".

ఈ విధంగా బతిమాలిన సీతతో / "నిద్రనీకు లేకుంటే నాకేమిసీత

గంటవలె దీపమ్ము అది నాకు తోడు... ॥ నిద్ర॥ / గంధమ్ము కస్తూరి అది నాకు తోడు ॥నిద్ర॥

/ పట్టెమంచం పరుపు అది నాకు తోడు...."

అని రాముడు తన ఉక్రోషాన్ని వెళ్ళగక్కాడు. అది విని సీత అత్త వద్దకు వెళ్ళి కౌసల్యతో చెప్పింది. వెంటనే తల్లి కౌసల్య రాముని వద్దకు వచ్చి

"దశరధుని పుత్రుడవు జనకులల్లుడవు / భూమిదేవల్లుడవు, బుద్ధటరనీకు

సీత చేసిన తప్పు శీఘ్రమున చెప్పు / నాకు యెరిగించరా నను గన్న తండ్రి” అని రాముని నిగ్గతీసినది. అందుకు రాముడు / “అమ్మ నీకోడల్ని అతిగారవముగా / నలినాక్షి పెంచితే నన్నుగైకొనునా.......”

అంటూ తలుపు తీశాడు.

**భారత కథా ప్రధాన పదములు:** వింటే భారతం వినాలి తింటే గారెలు తినాలి అను నానుడి గల భారతావనిలో భారత ప్రధానమైన పాటలు పదములు ఎన్నో వ్యాపించినవి. సుభద్రసారె, ద్రౌపది వల్వలు, ధర్మరాజు జూదం, కీచకవధ మున్నగుపాటలు కలవు. భారతం రాజకీయవేత్తలకి పారాయణ గ్రంథమైనది. ద్రౌపదీవస్త్రాపహరణ సమయంలో

"ఓయన్న గావవా - ఓ జనార్ధనగావు / ఓ నరసింహాగావనా మానంబుగాచుటకు మరియెవరులేరు” / సుభద్రసారెలో

పున్నమ్మనాడైన అట్లు వండుకోని / అల్లుడా రమ్మని పిల్చారే మీవాళ్ళు

కనుమనాడైనను గార్లు వండుకొని / కాముడారమ్మని పిలిచారె మీవాళ్ళు.

సుభద్ర దానికి సమాధానంగా / మావాళ్ళు పేదవాళ్ళు మాకేమి గలదు

పెట్టగల పెద్దింటి పెళ్లాడితేనే / అచ్చటలు ముచ్చటలు అన్నియును జరుగు.

ధర్మరాజు రాజసూయయాగంలో జ్యేష్టాదేవి వెళ్ళికూచుంటే అవమానం జరిగినందుకుగాను దుర్యోధనుడు ఆమెను ప్రత్యుత్థానం చేసి తనకు జయం కలిగేలా వరం పొంది మాయాద్యూతంలో గెలవడం జరిగిందని తెలిపే పాట కలదు.

**కీచక వధ ఘట్టంలో:** ఆడదాని చిత్తమ్ము అరిటాకు మొవ్వ

ఇల్లాలిగోరితే ఇదియొక్కనిందా / పతివ్రతను గోరితే పోను ప్రాణములు

ఈవిధంగా భారత కథా ప్రధానమైన గీతములు తెలుగునాట పల్లె ప్రజల నోళ్ళలో చొచ్చుకొనిపోయినవి.

**భాగవత కథా ప్రధానమైన పాటలు:** స్త్రీల పాటలలో శ్రీ కృష్ణ జననము, గోపికల జలక్రీడలు, సత్యభామ సరసము చెంచిత కథ, చిలుక రాయబారము, రుక్మిణీ దేవి సీమంతము, తులసీదళము, గజేంద్రమోక్షము అనునవి ముఖ్యమైనవి.

**శ్రీకృష్ణజననంలో :** "వసుదేవపుత్రుడమ్మ ఈ బిడ్డ వైకుంఠవాసుడమ్మా.

నవనీతచోరుడమ్మా ఈ బిడ్డ నంద గోపాలుడమ్మా........."

**రుక్మిణీదేవి సీమంతఘట్టంలో:** వసుదేవుడు దేవకి వద్దకు వచ్చి

మరి ఆరునెలలాయెనా మన రుక్మిణీదేవికిని / చేడెకు సీమంతములు శాయగవలెనని పలికె

ఈవిధముగా అనేక ఘట్టములు తెలుగువారి ముంగిళ్ళలో నాట్యమాడుతున్నాయి .

**శ్రామిక గేయములు:** కార్మికులు, కర్షకులు మున్నగువారు కష్టపడి పనిచేయునప్పుడు శ్రమను మరచుటకై పాటలు పాడుతూ పనులు చేస్తారు. గుంపులుగా కలిసి పనిచేసేటపుడు ఈ పాటలు పాడుకొంటారు. వీటిలో భక్తికి సంబంధించినవి ఆయా పనులకు సంబంధించినవి వున్నాయి . "ఊడ్పు పాట, కోత పాట, పొలము పాటలు ఈ కోవకు చెందినవే.

**బాలల గేయములు :** బాలల కొరకు పెద్దలు కల్పించినవి కొన్ని లాలి పాటలు, జోల పాటలు "జో అచ్యుతానంద జోజో ముకుందా......లాలి పరమానంద రామ గోవిందా......."

చిన్నతనంలో బాలలు ఆటలాడుకొనుచూ పాడుకొనే పాటలు

ఉదా: "చెమ్మ చెక్క చారెడేసి మొగ్గ / ముత్యాల చెమ్మ చెక్క ముగ్గులేయంగా

"కాళ్ల గజ్జ కంకాళమ్మ, వేగూ చుక్క వెలగా పండు" -

"గొబ్బిళ్ళో, గొబ్బిల్లో కొలనిగోపనికి గొబ్బిళ్ళో"

మొదలైన పాటలు తెలుగింట బాలల నోళ్ళలో మనకు విన్పిస్తూనే వుంటాయి.

**శృంగార రస గేయములు:** జానపద సాహిత్యము నందు శృంగార రసాత్మక గేయములు ప్రధానమైనవి. ఉన్నవ లక్ష్మీనారాయణ గారి మాలపల్లి నవల యందలి జ్యోతి, అప్పాదాసుల ప్రేమని ఈ గేయముతో పోల్చవచ్చును .

కంటికి కాటుక బెట్టి కడవా చంకన బెట్టి

కళ్ళనీళ్ళు కడవనిండెను గదరా చల్ మోహనరంగా!"

"నీకు నాకూ ఈడు జోడు నిన్నొక్క నిమిషమైనా

విడనాడ జాలకుంటిని గదరా"

మరో గేయంలో

వస్తావంటే పిల్ల వస్తావంటే / కొత్త కోరంగిలానే నీవొస్తావంటే అని ప్రియుడు

వస్తాగానీ నే వస్తా గానీ, నన్ను కొట్టకుండ తిట్టకుండ వుంటావట్రా

ఇలా అనేక గేయములు శృంగార రసాత్మకములుగా మనకు కన్పిస్తున్నాయి .

**కరుణ రసాత్మక గేయములు:** జానపద వాఙ్మయంలో కరుణరసాత్మకమైన గృహ హింసలకు లోనై అష్టకష్టములు పడు అత్తింటి కోడళ్ళ గురించి అనేక గేయములు కరుణ రసాత్మకంగా వున్నాయి.

ఉదా :- సన్యాసమ్మని అత్తగారు దాలమ్మ ఎలా ఏలుతుందో చూడండి / పరమాన్నమొండిన వేళ సున్నమిస్తాదీ దాలమ్మ / అన్నమొండిన వేళ ఆరిక జావయిస్తాదీ దాలమ్మ / కుడుములొండిన వేళ తవిటి కుద్దులిస్తాదీ దాలమ్మ

అరిసెలొండిన వేళ పోయిరొట్టెలిస్తాదీ దాలమ్మ / కాలు కంకణమేసి యేలుచున్నాదీ దాలమ్మ / చేతి కంకణమేసి యేలుచున్నాదీ దాలమ్మ

ఈ విధంగా కరుణ రసపూరితమైన అబలల గాథలెన్నో ఈ జానపద వాఙ్మయమున తలదాచుకొనినవి.

పల్లెటూళ్ళలో నేటికీ పెళ్ళిపాటలు, సీమంతపు పాటలు, మంగళ హారతులు పాడుటకు ప్రత్యేకముగా కొందరు ఉత్సాహమును చూపించెదరు. ఆంధ్రదేశమునందలి ప్రజల జీవన విధానములో ఈ జానపద గీతములు అంతరాంతరములలోనికి చొచ్చుకొని పోయినవని చెప్పవచ్చును. పల్లెటూళ్ళలోని అక్షర జ్ఞానమైనాలేని పామరులకు కూడా రామాయణ భారత, భాగవత కథలు తెలిశాయంటే అవి జానపద గేయముల వలనేనని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఆధునిక కాలంలో కూడా చాలామంది కవులు ఈ జానపద సాహిత్యం వైపు ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు. పల్లెప్రాంతపు ప్రజలను మాత్రమేకాక పట్టణ ప్రజలను కూడా ఈ జానపద గేయములు ఆకట్టుకొంటున్నాయి . ప్రాచీన ఆచార వ్యవహారములు, భారతీయ సంస్కృతి, జానపద గేయముల ద్వారా నిత్యనూతనముగా వున్నది. కనుక జానపద వాఙ్మయము జాతి జీవన ప్రతిబింబమని నిస్సందేహముగా చెప్పవచ్చును.




Dr. V. Bhavani, Lecturer in Telugu, speaking on the special role of literature in life

# ESCAPE (Novel Review)

**Dr. G. Seshu,**
**Lecturer in English,**
**Govt. College for Women (A), Guntur.**

Manjula Padmanabhan has been one of the most potent literary voices in contemporary India. An artist, cartoonist, playwright, short story writer, journalist, children's author, novelist, she has always pursued us to rethink what it means to be a woman in modern nation state and to interrogate women's relationship with technology and state power. *Escape* (2008) is her first attempt at writing fiction for adults. The novel is a dark dystopian fable which introduces the reader to a post-apocalyptic scenario in which women have been almost completely eradicated by the phallogocentric state apparatus and human beings are substituted by a new, genetically-engineered, race. The protagonist Meiji is the only survivor of the near-complete femicide and the novel documents Meiji's and her uncle Youngest's quest to escape the tyranny of the state machinery. The novel examines the feminist dystopia as Padmanabhan critiques the subaltern status of women in India, where fifty million girls go 'missing' from population according to the UN report. Setting her novel in this background, Padmanabhan has presented a protest against the marginal status of women in modern India.

The danger of "erasing" woman from the human race and destroying Nature is lurking around the planet. Manjula Padmanabhan's ecofeminist novel, *Escape* (2014), presents such an exigency. The story is about a country (name not mentioned, however could be India) where the ruler, the General, exterminates all the women because of his hatred for Woman race. The writer, while relating the conditions that led to the complete absence of women, describes the Escape of Meiji from that country who has been hidden by her three uncles for about

fifteen years. In order to keep the men away from the thoughts of women, the latter are pictured as "monsters." The women who existed during a "Time Before," disappeared from the world (which means their country) for reasons unknown. In the novel *Escape*, the writer symbolizes the absence of women in the country with the absence of green nature. Instead of 'green nature', there exists a "desolate landscape, mile after mile of grey scrub through which nothing moved, nothing stirred, all the way to the horizon" (Padmanabhan, 11). The drones created by men through genetic mutation manage the work in the whole country. Beyond the estates of the brothers, the Uncles of Meiji, is vast space called the "Great Waste." The interviewer who interrogates the General on one occasion calls the country "a radioactive wasteland." Only brief nostalgic reminiscences of "an orchard at one time," "previous habitation," and "the bare patch of earth," remain (Padmanabhan, 319).

The novel that embodies the features of both a travelogue and an adventure chronicles a tale of love and self-discovery at several unexpected layers. As a novel it tells a gripping and engrossing story that unsettles in the minds of the readers. The tale pulls the readers along till the finishing point. In its captivating portrayal of tender relationships blooming and thriving in a vicious, vindictive and forbidding landscape, the novel bears out Manjula Padmanabhan's genius as a creator of compelling alternative wrlds.



Dr. G. Seshu , Lecturer in English




Dr. G. Seshu (Lecturer in English)




Dr. S. Divija Devi (Lecturer in Telugu)

## 'కథ' వెనుక 'కథ'

డా. యస్. దివిజాదేవి,
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

భారతదేశం కథలకు నెలవు. మనం చిన్ననాటి నుండీ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య ల పక్కన చేరి కథలు వింటూనే పెరిగాము. ఊ.......కొడుతూనే నిద్రలోకి జారుకున్నాము. చాలా వరకు కథలు కాస్త వాస్తవానికి అనేక కల్పితాలు జోడించి అందంగా చెప్పబడ్డవే. నీతి, ధర్మం, సాహసం, ఔదార్యం, సమయస్ఫూర్తి......లాంటి అనేక విషయాలను ప్రధానంగా చేసుకొని కథా సాహిత్యం రచింపబడ్డది. జానపద కథలు సామాన్యులను, మాన్యులను సైతం సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తాయి.

కేవలం మనుషులు, దేవుళ్ళే కాదు, మానవాతీత శక్తులు, పశువులు, పక్షులు, వృక్షాలు లాంటివి అనేకం పాత్రలుగా ఉంటూ మనకు జీవిత సత్యాలను బోధిస్తాయి. జీవన గమనానికి మార్గదర్శనం చేస్తాయి. మన వ్యక్తిత్వం రూపుదిద్దుకోవడంలో తోడ్పడుతాయి.

కథలు చెబుతూనే మనం పిల్లల్ని పెంచాము. అవి జానపద కథలూ కావచ్చు, రామాయణ, భారత, భాగవతాల్లోనివి కావచ్చు, ఆ ప్రధాన కథలకు అనుబంధంగా అనేక కథలు కూడా ఉన్నాయి. అరేబియా లాంటి దేశాలనుండి మన దేశం లోకి అడుగుపెట్టిన అరేబియన్ నైట్స్, అలీబాబా నలభై దొంగలు లాంటివే కాక, ఇటీవలి కాలంలో నిన్నటి తరం పిల్లల్ని అలరించిన 'హ్యారిపోర్టర్' లాంటి అనువాద కథలూ కావచ్చు.

బృహత్కథ, పంచతంత్ర కథలు, గాథా సప్తశతి, కాశీ మజిలీ కథలు, బేతాళ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, పిట్టకథలు, తాతమ్మ కథలు, తెనాలి రామకృష్ణ కథలు, విక్రమార్క కథలు, చందమామ కథలు, అమరావతి కథలు, మా పసలపూడి కథలు, మాల్గుడి కథలు...... ఇలా అనేక రకాల కథలు తరతరాలనుండి మనలను అలరిస్తూనే ఉన్నాయి. మన వ్యక్తిత్వ రూపకల్పనలో తోడ్పడుతూనే ఉన్నాయి.

లోకరీతిని, నీతిని వివరించే ఈ కథలను వాస్తవాలను జీర్ణించుకోలేని సందర్భాలలో ఆయా కథల్లోని పాత్రలను, సన్నివేశాలను, సంఘటనలను గుర్తుకు తెచ్చుకొని వారి సమస్య ముందు మన సమస్యను చిన్నదిగా చూసుకొని స్వాంతన పొందుతాము. రాముడు, కృష్ణుడు అనుభవించిన కష్టాల ముందు మన సమస్యలు ఏపాటివని తర్కించుకుంటాము.

ఇక నేటి తరం విషయానికి వస్తే కళ్ళు తెరవగానే కనిపించాల్సింది 'స్మార్ట్ ఫోన్'. ఆ మాయలో పడి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నామేమో, నాటి కథలను వినే సమాయమూ, మననం చేసుకునే తీరికా ఉండటం లేదు...... కథలు చెప్పే నానమ్మలు, అమ్మమ్మలకు దూరమై పోతున్నాము. ఈ మాయా ప్రపంచంలో అమానవీయ జీవితం వైపు పడుతున్న అడుగులను అడ్డుకునే వారే కరువవుతున్నారు. అలాంటి వారికి కనువిప్పు కలిగించేవే కథలు.

ఈ కథలను మనం ఉన్నది ఉన్నట్టుగా చూసి, దీనిలో ఏముందీ అనుకుంటే, లభించేది శూన్యమే. ప్రతీకాత్మక ధోరణితో అర్థం చేసుకుంటే, తెలుసుకునే అంశాలు ఎన్నో, మరెన్నో ఉంటాయి. అలాంటి కథల్లోని ఒక కథల సంపుటే గుణాఢ్యుడు రచించిన బృహత్కథ. ఈ కథ రాయడానికి కారణమైన విషయాలను మన మిప్పుడు తెలుసుకుందాం.

తెలుగు నేలను పరిపాలించిన మొదటి ఆంధ్ర రాజవంశం 'శాతవాహనులు'. వీరు క్రీ.పూ. 250 నుండి క్రీ.శ. 250 వరకు పరిపాలించారు. వారిలో ఎందరో రాజులు ప్రసిద్ధులు. వారిలో సాహిత్యం మూలంగా అత్యంత ప్రసిద్ధుడైన ఒక రాజు క్రీ.శ. ఒకటవ శతాబ్దానికి చెందిన హాలుడు. నాడు పండిత భాషగా సంస్కృతం, రాజభాషగా ప్రాకృతం, పామర భాషగా తెలుగు ఉండేవి. ఇతను చిన్న వయసులోనే రాజుకావడం, చిన్ననాటి నుండే అనేక యుద్ధాలలో విజయం సాధించి చక్రవర్తి స్థానాన్ని అధిరోహించడం తో నాటి పండిత భాష అయిన సంస్కృతంలో ప్రావీణ్యం సంపాదించలేకపోయాడు.

అలాంటి హాలుడు విశ్రాంతిగా ఉన్న ఒకరోజు తన భార్య సింహాళరాజపుత్రి, మహా పండితురాలు, లీలావతీ కావ్య రచయిత్రి అయిన లీలావతితో కలిసి జలకాలాడుతూ నీళ్ళను

ఆమెపై చిలకరించాడు. ఆమె "మోదకైస్తాడయా" అంటుంది. "మా ఉదకై తాడయ" (నీళ్ళతో కొట్టొద్దు) అని అర్థం. సంస్కృత పాండిత్యం లేని హాలుడు ఆ మాటను 'మోదకాలతో కొట్టు' అని అర్థం చేసుకుంటాడు. మోదకాలు తెప్పించి వాటితో కొట్టడం మొదలు పెడతాడు. మోదకం అనేది లడ్డు లాంటి ఒక తీపి వంటకం. నీళ్ళతో కొట్టడాన్నే తట్టుకోలేని ఆ సుకుమార లీలావతి మోదకాలతో కొట్టడం, సంస్కృత ప్రావీణ్యం రాజుకు లెకపోవడాన్ని చూసి అలిగి వెళ్ళిపోతుంది.

రాణి ఎందుకు మధ్యలోనే వెళ్లిపోయిందో అర్థం కాని రాజుగారు పండితులతో విషయాన్ని చెబుతారు. తన పొరపాటును గ్రహిస్తారు. వెంటనే సంస్కృతం నేర్చుకోవాలని నిర్ణయించుకుంటారు. తనకు ఆరు నెలలలో సంస్కృతం నేర్పమని గుణాఢ్యున్ని కోరుతాడు. అసాధ్యమంటాడు గుణాఢ్యుడు. నేను నేర్పుతానంటాడు మరో సంస్కృత పండితుడు శర్వవర్మ. అలా ఆరు నెలలలో నేర్పగలిగితే తాను రాజ్యం వీడి పోతాననీ, సంస్కృత ప్రాకృత భాషల్ని వదిలి వేస్తాననీ అంటాడు గుణాఢ్యుడు. నేర్పకపోతే తానూ రాజ్యం వీడి వెళతానంటాడు, సంస్కృత ప్రాకృత భాషల్ని వదిలి వేస్తానంటాడు శర్వవర్మ.

శర్వవర్మ 'కాతంత్ర వ్యాకరణం' రచించి రాజును అనుకున్న సమయానికే సంస్కృతంలో పండితుణ్ణి చేస్తాడు. అనుకున్న ప్రకారం గుణాఢ్యుడు సంస్కృత ప్రాకృత భాషాల్ని వీడి, రాజ్యాన్ని వదిలి అడవులకు చేరుకుంటాడు. అక్కడ తన రక్తంతో పైశాచి భాషలో ఏడులక్షల శ్లోకాలతో బృహత్కథ రాస్తాడు. గుణాఢ్యుని శిష్యులు ఆ గ్రంథాన్ని రాజు వద్దకు తెసుకెళతారు. సంస్కృతం మోజులో ఉన్న హాలుడు పైశాచి భాషలో ఉన్న బృహత్కథ ను నిర్లక్ష్యం చేస్తాడు.

శిష్యులు అవమానంతో తిరిగి వస్తారు. ఆగ్రహించిన గుణాఢ్యుడు కావ్య హోమం చేస్తాడు. తన బృహత్కథ లోని ఒక్కొక్క శ్లోకాన్ని చదివి అగ్నిలో వేస్తాడు. ఆ కథలు వింటూ పశుపక్షాదులు జాతివైరం మరిచి, నిద్ర, ఆహారాలు మానుకొని ఆ హోమగుండం చుట్టూ విచార వదనాలతో కూర్చొని శోకిస్తూ ఉంటాయి. ఈ దృశ్యాన్ని వేటగాళ్ళు రాజుకు చేరవేస్తారు.

రాజు వెంటనే బయలుదేరి అడవికి చేరుకుంటాడు. గుణాఢ్యునికి క్షమాపణలు చెప్పి కావ్య హోమాన్ని ఆపిస్తాడు. కానీ, అప్పటికే ఆరు లక్షల శ్లోకాలు అగ్నికి ఆహుతయ్యాయి. లక్ష శ్లోకాలు మాత్రమే మిగిలాయి.

పైశాచి భాషలోని ఆ లక్ష శ్లోకాలు ప్రస్తుతం అలభ్యం. కానీ పదవ శతాబ్దంలో దీన్ని "కథా సరిత్సాగరం" అనే పేరుతో సోమదేవసూరి సంస్కృతం లోకి అనువదించాడు. పదకొండవ శతాబ్దంలో క్షేమేంద్రుడు సంస్కృతం లోనే "బృహత్కథా మంజరి" పేరుతో అనువాదం చేశాడు. ఎన్నో కావ్యాలకు, నాటకాలకు ఇతివృత్తాలను అందించింది బృహత్కథ. బృహత్కథ అంటే పెద్ద కథ అని అర్థం.

'వత్స' దేశపు రాజైన ఉదయనుడు, అతని కుమారుడు నరవాహనదత్తుల అద్భుత కథ ఇది. ఈ ప్రధాన కథలో, కథలో కథ, కథలో కథ గా అసంఖ్యాక కథలు అల్లాడు కవి. వేల పౌరాణిక, చారిత్రక, సామాజిక పాత్రలతో నవరసాలతో కూడిన ఇతి వృత్తాలతో, మనోహరమైన వర్ణనలతో, ఆకాశ గమనం, పరకాయ ప్రవేశం లాంటి అద్భుత మాయలతో చిత్ర విచిత్ర సన్నివేశాలతో అల్లిన ఈ బృహత్కథ ఆరంభం నుండి ముగింపు వరకు పాఠకుణ్ణి కట్టిపడేస్తుంది. అద్భుత కథా ప్రధానాలైన గ్రంథాలన్నీ దీని ముందు మహా సాగరం ముందు పిల్ల కాలువల్లా కనిపిస్తాయి. అనేక కథా సరిత్తులు (కథలు అనే జీవ నదులు) వచ్చి చేరి సంపన్నమైన సాగరంగా భావించాడు కాబట్టే సోమదేవసూరి దీనికి "కథాసరిత్సాగరం" అని పేరు పెట్టాడు. ఈ మహా గ్రంథాన్ని వేదము వేంకటరాయ శాస్త్రి గారు "కథాసరిత్సాగరం" అనే పేరుతోనే తెలుగులోకి 'గ్రాంథికభాష' లో అనువాదం చేశారు. భారతీయ కల్పనా కథల సామర్థ్యానికి దివిటీ పట్టే రచన ఇది. ఇదీ... 'బృహత్కథ' వెనకున్న 'కథ'.



# నా తోడు నీడ నాన్నే

డా. పరుచూరి విజయలక్ష్మి,

తెలుగు అధ్యాపకురాలు.

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

నాన్న అన్న పిలుపే నాకున్న ధైర్యం

నాన్న అన్న పిలుపే నాకున్న బలం

ఆడపిల్ల అంటేనే బరువుగా భారమనే కాలంలో కూడా,

కాదు

ఆడపిలలంటే అష్టలక్ష్ముల సమాహారమని వాదించేవాడివి.

అంతేకాదు

మా అమ్మే ఇల పుట్టినటువంటి ఆడపిల్ల

అని నమ్మేవాడివి.

భౌతికంగా ఉన్నా, లేకున్నా ఎంత ఎదిగినా

మనకు నాన్నే తోడన్నది నిజం.

నాన్న అనుపదమే అను నిత్యం సంస్మరణీయం.

అడుగేస్తే కందుతుందేమోనని

ఎంతదూరమైనా ఏ ప్రాంతమైనా భుజాలెక్కించుకొని

తానే నాకు వాహనమైనాడు.

చదువుకోక పోయినా సంస్కారాన్ని

తన చేతల ద్వారా నేర్పిన చేనేత కళాకారుడు.

చిన్నతనంలో  స్కూల్ ఫస్ట్ రావడం చూసి

కూతురుతోనే నా గుర్తింపు అని ఉబ్బి తబ్బిబ్బయిన అల్పసంతోషి.

ఎవరు ఎంతగా ఎగతాళి చేస్తున్నా

ఎవరింటికో వెళ్ళే ఆడపిల్ల చదువు కోసం

ఇంత కష్టం, ఖర్చు అవసరమా?

అని ప్రశ్నించే అందరికీ,

అన్నం పెట్టి అమ్మ ఎక్కడున్నా అమ్మే

అందుకే ఎంత కష్టమైనా ఎదుర్కుంటానని

ధీటుగా జవాబిచ్చి ఎదురీదిన గజ ఈతగాడు.

ఇలాంటి కూతురుంటే ఏ తండ్రయినా

గుండెలమీద చేయి వేసుకొని ప్రశాంతంగా బ్రతకొచ్చని

అందరికీ చెబుతూ ఉండే నిత్య సంతోషి

కాదు నాన్న

నాలాంటి ఆడ పిల్లలందరికీ

నీలాంటి తండ్రుంటే ఏ కూతురైనా

ఎంతో గొప్ప స్థానంలో నిలబడుతుంది

ఇంతమంది ముందు నన్ను తలెత్తుకొని నిలబడేలా

చేసిన నీకు నేనేమివ్వ గలను?

అనుక్షణం గుండెల్లో గుడికట్టి పూజించడం తప్ప.






Dr. P. Vijaya Lakshmi (Lecturer in Telugu)




Dr. K. Vijaya Kumari (Lecturer in Hindi)

# 'అమ్మ' ఔన్నత్యం

డా. డి. ధాత్రికుమారి,
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

అమ్మే యిలలో  ప్రత్యక్షదైవం
అమ్మలేని జీవితం
జీవన్మరణం.
కేవలం అమ్మ ఒడే
అతుల అవ్యాజ ప్రేమ ధామము.
ఈ ప్రత్యక్ష దైవాన్ని
గౌరవించి ఆరాధించు
ఆ కనబడని దైవాన్ని
దర్శించినంత భాగ్యం
నీ కనులముందు
ప్రత్యక్షం......
అమ్మ చేతితో తినిపిస్తే చాలు
పచ్చడన్నమైనా
మృష్టాన్న భోజనం కంటే
అతిమధురం.
అమ్మ ఒడిలో శయనిస్తే
క్షీరాబ్ధిలో శయనించినంత హాయి......
అమ్మ ప్రేమ ముందు

ఆ ఎవరెస్ట్ శిఖరోన్నతి ఎంత? –

అమ్మ ప్రేమతో

అధిరోహించగలను

ఎంతటి ఉన్నతోన్నత శిఖరాల నయినా

అనుపమానమైన

తల్లి ప్రేమలోనే దాగుందీ......

సృష్టి రహస్యం.......






Dr. D. Dhatri Kumari (Lecturer in Telugu)

## 'కళాతపస్వి' కి అక్షర నీరాజనం

శ్రీమతి యం. విజయలక్ష్మి,
ఆంగ్ల అధ్యాపకురాలు,
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

మీరు తెలుగు జాతికి, సినీ ప్రరిశ్రమకు శివుడులాంటి వారు
అందుకే మీరు ఒక "శంకరాభరణం".
మీరు తెలుగు చిత్ర పరిశ్రమను మధించిన ఒకగొప్ప వ్యక్తి
అందుకే మీరు ఒక "సాగరసంగమం".
మీరు సినీ జగత్తుకు అంతటికి
అరుదైన ఒక "స్వాతి ముత్యం"
మీ జిజ్ఞాసపు వెలుగులతో సినీ పరిశ్రమలో
వెన్నెలలు కురిపించిన ఒక "సిరివెన్నెల"
తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు చూపించటంలో
మీరు ఒక "సిరిసిరి మువ్వ".
మీరు ఈ సినీ జగత్తుకు ఒక "జీవనజ్యోతి" అయి
తెలుగు "ఆత్మగౌరవాన్ని" నిలబెట్టిన నిగర్వి.
మీ "స్వయంకృషి" తో నిలబెట్టిన తెలుగు పరిశ్రమకు
మీరు ఒక పచ్చని "శుభలేఖ" అయ్యారు.
మీ గొప్ప "శుభ సంకల్పం" అందరికి బాట
మీరు పూయించిన "స్వర్ణకమలాలు" ఎన్నో ఈ సినీ జగతి లో......
మీరు లోక కళ్యాణం కోసం వచ్చిన "సూత్ర ధారులు" గా

“సీతాలు సింగారం” అంటూ  “సీతా(సినీ)మహాలక్ష్మి” కి సింగారం అద్దారు.

మీరు కులంతర వివాహాలు ప్రోత్సహిస్తూ వేసిన “సప్తపదులు”

ఎందరికో అనుసరణీయ ఆదర్శం.

మీరు కళలకు వయస్సుకు సంబంధం లేదు

అని నిరూపించిన "స్వాతి కిరణం ".

మీరు సినీ జగత్తులో విలువలు కాపాడిన "ఆపద్బాంధవుడు”.

ఈ సృష్టికి ప్రతి సృష్టి చేసిన ఈశ్వరునిలా

మీరు మూగ వోయిన మా హృదయాలకు

“శృతిలయలు” అందించారు.

భాగవదర్శనకై దివికేగిన ఓ ‘కళాతపస్వీ’ అందుకోండి

మీకు ఇవే మా కవితాక్షర “స్వరాభిషేకాలు”.






Smt. M. Vijayalakshmi (Lecturer in English)

# कोशिश करने वालों की हार नही होती

**(Motivational Poeme)**

**Dr. K. ViJaya Kumari,**
**Lecturer in Hindi,**
**Govt. College for Women (A), Guntur.**

लहरों से डर कर नौका पार नहीं होती।
कोशिश करने वालों की हार नही होती॥

नन्ही चोटी जब दाना लेकर चलती है।
चलती दीवारों पर, सौ बार फिसलती है॥

मुट्टी उसकी खाली हार बार नदी होती।
कोशिश करने वालों की हार नहीं होती॥

असफलता एक चुनौती है, स्वीकार करो।
क्या कमी रह गई, देखी और सुधार करो॥

जब तक न सफल हो, नीद चैन की व्यागों तुम ।
संघर्ष का मैदान छोड़ मत भागी तुम ॥

कुछ किये बना ही जय जयकर नहीं होती।
कोशिश करने वालों की हार नही होती॥

नही विघ्न - बाबाओं को हम स्वयं
बुलाते पति है

फिर भी यदि वे आ जाये तो, कभी नही घबडाते है।
मेरे मत में तो विपदाएँ, है प्राकृतिक परिक्षाएँ
उनसे वही डरे, कच्ची हो, जिनकी शिक्षा-दीक्षाएँ

# DISPOSSESSED

**Sri K. Chandrasekhara Rao**
**Lecturer in English**
**Govt. College for Women (A), Guntur.**

My mother says, "You are living far away.
Okay. You are an employee.
But my wish…
Come to see me at least once a month.
These pains…
They are getting worse"
She presses her knees.
She shows me her swollen feet
And presses them with her fingers.
I see the pit where she presses.
I see the fluid accumulation in her feet.
She continues..
"The women of my age are actively working.
They are eating every kind of food and eating well.
What is my fate?
These pains….
I just watch them going to the fields to work.
They are earning wages for their work even at this age.
I feel sad. I don't like this. It is not good.
I have been working all my life.
I am sad I cannot work now."
I see her disappointment.

I express my annoyance.

I say…

“I told you many times.

Stop worrying about everything.

I am earning.

Take rest. Be happy.

You have three sons and two daughters and many grand-children.

Take medicines regularly. Eat good food.

I am here.

You are old now and pains are common”.

My mother says….

“Keep in mind… come to see me at least once a month.”

“Okay.” I say….

I receive a call from my nephew.

“Grandmother is no more.”

“What? What happened?” my response out of shock.

“ It seems heart arrest” he says.

“When? What are you all doing?”

He says, “It happened suddenly. She sat on the cot leaning against the wall.

She became still. She stopped breathing. No struggle. No cry of pain.

She was alone for a few minutes.” ….

There is a spread of white hot burnt bones

- where there was the pyre a few hours ago.

The soil is still fuming.

They are gathering the bones into a heap.

I gaze at the bones being piled up.

It is mostly whitish ash.

I see the knee caps and I see the piece of the skull left unburnt.

I see the fumes rising as they pour buckets of water

To cool down the ground and the white mortal remains.

I have a strange feeling of a wave passing through my entire body.

I see the wave leaving my body.

I feel the pains of my mother leaving my body.

I feel the jerk.

I am dispossessed of my mother’s pains.

Relief! My mother suffers no more pains!

Her words ring in my ears.

Her complaining painful face flashes on my mind’s eye.

A story of whole life twirls round my head...




Sri K. Chandrasekhara Rao (Lecturer in English)

# ఉగాది

కుమారి జి.వి.యస్. ప్రణయిని,

Lecturer in Computer Science,
Govt. College for Women (A), Guntur.

ప్రకృతి పరవశానికి మనిషి చేసే పండుగ ఉగాది...

వసంత దీపికా గమనానికి ఎదురుచూసే.. కోయిలమ్మ ఎదురుచూపులు ఫలించే రోజు...
సూర్యుడు🌞 చైత్ర రథం పై పయనమయ్యే రోజు..
ఇన్నాళ్లు తెల్లని మంచు సరాలు చూస్తూ స్తబ్దుగా ఉన్నది చాలు..!!
పచ్చని లేత చిగురు సోయగం చూడటానికి సిద్ధమవ్వమని
ప్రకృతి కన్ను మీటి సైగ చేసే రోజు...

శిశిరానికి 🍁🍂వీడ్కోలు పలికి..
వసంతాన్ని🌿☘️🌱 ఆహ్వానించే రోజు...

మనిషి కూడా తన శిశిరానుభూతులను మరిచి..
కొత్త మజిలీ ని ప్రారంభించాలని...
కొత్త గమ్యాల వైపు పయనమవ్వాలని సందేశం తెచ్చే రోజు

ఉగాది పచ్చడి తయారు చేయడానికి.. వేంచేయమంటూ
వేపపువ్వు ఆహ్వానం పలుకుతుంటే..🥳
మధురానుభావాలలో మైమరిచింది చాలు...
నా సంగతి చూడమంటూ... బెల్లం తియ్యగా కసురుతుంటే...😊
నన్ను మరిచితే రుచే లేదురా అని ఉప్పు ఉప్పొందిస్తుంటే..😏

పులుపు లేని పులకింత వ్యర్థం సుమా..!! అని చింతపండు చింతిస్తుంటే...😒

నేను వద్దా మరి...!!?? అని

వగరు లేత మామిడి వగలు పోతుంటే....😔

నన్ను ఇంకా కలపలేదన్నట్టు కారం కొరకరా చూస్తుంటే...😠

ఉగాది పచ్చడి తయారు చెయ్యకుండా... రుచి చూడకుండా ఉండగలమా....!!

వివిధ రూపాలు.. రుచులు కలిగిన పండ్లు, పదార్థాలు చక్కగా కలిసిపోయి, ఇమిడిపోయి...

కొత్త రుచిని అందిస్తుంటే...

మనిషి మాత్రం తన జీవితం లోని పరిస్థితులకు అనుగుణం గా తనను తాను

మలుచుకోలేడా!!??

ఈ పండుగని తెలుగు వాళ్ళు, కన్నడిగులు "ఉగాది" అని పిలిచినా,

కేరళ వాళ్ళు “విషు” అని పిలుచుకున్నా...

తమిళనాడులో "పుతాండు" అని సంబరం చేసినా...

పండుగ ఇచ్చే సందేశం ఒక్కటే..

కుల, మత భేషజాలకి అతీతం గా...

కొత్త ఊహలకు ఊపిరి పోస్తూ..

నూతన గమ్యాలకి చేరడానికి గమనమిస్తూ...

జరుపుకుందాం...ఈ నూతన సంవత్సరాది పండుగను...🤝🤝🌻🌹💐🌷



## విజయం వైపుకు ప్రయాణం

డా. యం. హనుమంత రాజు
జంతుశాస్త్ర అధ్యాపకులు.
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

- విజయం కావాలనుకుంటే మనిషి ముందు మారాలి. పాత దానిని వదిలి కొత్తగా మారాలి, ఆలోచించాలి, మంచిని పెంచుకొని, చెడును తెలుసుకొని ముందుకు వెళ్ళాలి.
- మార్పు అనేది 20 వ శతాబ్దపు 'స్లోగన్'. మారుతున్న కాలానికి తగ్గట్టుగా నువ్వు నీ బలాలను మార్చుకొని గమ్యం చేరుకోవాలి.
- ఒక అపజయం పది విజయాలకు నాంది. అపజయం కలిగినప్పుడు ఆగిపోకుండా మళ్ళీ మళ్ళీ ప్రయత్నిస్తే గెలుపు సాగిస్తారు తప్పక.
- తన మనస్సును తాను జయించిన వాడే నిజమైన వీరుడు. తనను తాను వశపరచుకోగల మనిషిని దేవతలు సైతం ఏమీ చేయలేరు. అతని విజయాలను అపజయాలుగా మార్చలేరు.
- కష్టపడి గెలిస్తే వచ్చేది ఆత్మ తృప్తి. కానిది, చేతకానిది అనేది లేనేలేదు.
- ప్రతీ మనిషిలోనూ ఊహించలేనంత నేర్పు, సామర్థ్యం ఉంటుంది. దానిని గుర్తించి, ఉపయోగించుకుంటే విజయం తథ్యం.
- తాత్కాలిక పరాజయాలు వచ్చినా చివరి గెలుపు కష్టపడిన వారికే.
- మీలోని నైపుణ్యాలను మీలో దాచుకొని చనిపోతే అవి వృధా అవుతాయి. ఈ లోకాన్ని వీడలోగా మీరు నేర్చుకున్నవి, చూసినవి కొందరికైనా నేర్పండి. అవి కొందరి విజయాలకు పనికి వస్తాయి. ఏదీ దాచుకొని వెళ్ళొద్దు. అంతా ఖాళీ చేసుకొని వెళ్ళండి.
- జీవితం ఎవరికీ పూలగుత్తి ఇచ్చి విజయాన్ని ఇవ్వదు. మనిషి ప్రాణాళికలతో కష్టపడి సాధించాలి, గెలవాలి. సాధించే శక్తి మనిషికే ఉంది.

- ❖ విజయాన్ని సాధించేందుకు ఎదురయ్యే భయాలను, అడ్డంకులను, తొలగించుకొని విజయ బాట వేసుకోవాలి.
- ❖ ఓటమి అనేది ఒక దశ. అది స్థితి కాదు. ఎక్కడా ఆగిపోకుండా సాగిపోవాలి. విజయం ఒకసారి వరిస్తే, వరుస విజయాలే మనకి. ప్రారంభించడం మనవంతు.
- ❖ ప్రకృతిని కాలాన్ని మనకు అనుగుణంగా మలచుకొని కష్టపడి ముందుకు వెళ్ళాలి.
- ❖ అపజయాలు, అవమానాలు, అపశకునాలు కొన్నాళ్ళే, చివరికి గెలుపు తప్పదు.
- ❖ ప్రతీదానిలోనూ మంచీచెడు ఉంటాయి. మంచిని తీసుకొని ముందుకు వెళితే వెనుకకు చూడనవసరం లేదు.
- ❖ మనుషులకు ఉండే లక్షణాలు రెండు. ఆలోచన, ఊహించుకోవడం. అతిగా, ఎక్కువగా ఊహించుకొని పని మొదలుపెట్టక ముందే కష్టాలు, నష్టాలు వస్తాయని ప్రయత్నాన్ని ఆపడం, అట్లా కాకుండా మంచి ఆలోచనలతో శ్రద్ధగా, మంచి నమ్మకంతో మొదలుపెడితే విజయం వరిస్తుంది.
- ❖ మంచి ఆలోచన కానీ, చెడు ఆలోచన కానీ మనసులో మొదలవుతుంది. ఆరోగ్యకరమైన ఆలోచనలను ప్రోత్సహించి, చెడు వాటిని ఆదిలోనే విరిచి వేయడం మనసుకు నేర్పాలి.
- ❖ క్రమశిక్షణ ప్రకారం మనసును అదుపులో పెట్టుకుంటే మనుషులు మహాత్ములు అవుతారు. విజేయులవుతారు. దానికి ఉదాహరణ రాముని నుండి గాంధీ వరకు. మనమూ వారిలా ప్రయత్నించి గెలవాలి.
- ❖ వేచి చూడటం కాదు. కాలాన్ని వృధా చేయకుండా మన ప్రయత్నం మేరకు తొలి అడుగు వేయాలి. రెండో అడుగు దానంతట అదే వస్తుంది. గెలుపును చేరుకుంటాం.
- ❖ ఆణిముత్యాలు సముద్రంలో నిగిడి ఉంటాయి. వెదికి శోధించాలి. కష్టపడకుండా ఏదీ ఉచితంగా రాదు.
- ❖ గతం వద్దు ఈ క్షణం మనది. ఎంత ప్రయత్నిస్తే అంత మంచిది. భవిష్యత్తు మన చేతులలో ఉండదు కనుక విజయానికి నాంది పలుకు.
- ❖ మంచి విమర్శలు స్వీకరించండి. అవి మన గెలుపుకు ఉపయోగ పడతాయి.
- ❖ సాధన లేని విజయాన్ని ఆశించడం ఎడారిలో నీళ్ళ కొరకు వెదికే ప్రయత్నం వంటిది.

❖ విద్య మనిషిని సంపూర్ణ మానవుణ్ణి చేస్తుంది. విజయ బాట పట్టిస్తుంది.

❖ ఉపాధ్యాయుడే విద్యార్థులకు నిజమైన పాఠ్య గ్రంథం. వాటిని అనుసరిస్తే గెలుపు మనదే.

❖ మిమ్మల్ని బలవంతులుగా చేసే  ప్రతీ ఆశయాన్నీ స్వీకరించండి. బలహీన పరిచే ప్రతీ ఆలోచనను తిరస్కరించండి. గమ్యాన్ని చేరుకోండి. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతీ అడుగూ నిదానంగా వేయాలి.

విద్యార్థుల ప్రగతి కోసం నేను చదివిన, విన్న నాలుగు మంచి మాటలు వ్రాసాను. ఇవి వారికి ఎంతో ఉపయోగ పడతాయని ఆశిస్తున్నాను.



# Dauntless Spirit

**Dr. Anitha Pulagara,**
**MA; PGDTE MPhil; P.hd(EFLU),SET;NET,**
**Lecturere in English,**
**Govt College for Women(A), Guntur.**

Distorted self ……………..
But ascended to the heights with my spirit

Lost many an opportunity
But created my own waves of sand in an hourglass

Being tormented within self in haplessness,
Rose with flesh full of hopefulness

Tossed in Bankruptcy to the empty shore
But gathered drops of hope from the tides of Ocean

Drowned in a pool of worries
But elevated by the lighthouse of life

Being clipped of my wings of imagination,
The spirit of will glided me to the sky

Shocks running through my numbed veins,
Pooled up inspiration to erupt like volcanic lava

Entangled in the web of woes
But emerged with verve for emancipation

Tsunamic pains surrounded by so called near and dear
But endured with pleasures of the tear

Many attempted to pirate the confidence from me
But piloted the waves to move on and on ………….

It's me with myself
One on one
I'm the one that rises from the fall every time.




Dr. P. Anitha (Lecturer in English)




**Smt. T. Pranayaja (Lecturer in English)**

# My Teacher

**T. Pranayaja,**
**MA;B.Ed**
**Lecturer in English,**
**Govt. College for Women (A), Guntur.**

Oh Teacher, You are the bleacher of ignorance;
Preacher of tolerance and creature of excellence.
The remembrance of thy blissful countenance
Reflects upon me and gives me wonderful elegance.

Thy guidance brings out my potence.
This utterance shows your importance and my acceptance.
Thy diligence and intelligence give you eminence
And wins our reverence.

The evidence of thy existence
Is shown in the skillful balance
Of our parents' overindulgence
with thy constant vigilance.

Thy persistence enhances my perseverance
And improves my performance.
Thy presence is my assurance.
Thy clearance shuns away my turbulence .

I may not have eloquence
But certainly have deference.
You are always my preference.
You are always my preference

# Poet Nazeer

Sri Sd. Khadar Basha,
Lecturer in Urdu,
Govt. College for Women(A), Guntur.



کانٹا کسی کے مت لگا، گر مثلِ گل پھولا ہے تو
وہ تیرے حق میں تبر ہے، کس بات پر بھولا ہے تو
مت آگ میں ڈال اور کو، پھر گھانس کا پولا ہے تو
سن رکھ یہ نکتہ بے خبر! کس بات پر بھولا ہے تو

نظیر کہتے ہیں کہ انسان ایک پھول کی
مانند ہے۔ جب خدا نے اسے اچھی صفت پر پیدا کیا ہے تو اسے
کسی کی زندگی میں کانٹے کی طرح چبھن یا مشکلات پیدا نہیں کرنی
چاہیئے۔ لوگوں پر ظلم کرنا یا انہیں مصیبت میں ڈالنا زہر کی
طرح نقصان دہ عمل ہے۔ کسی کو دشمنی کی آگ میں نہیں ڈالنا
چاہیئے۔ کیونکہ انسان خود ایک گھاس کے گٹھے کی طرح ہلکا پھلکا
اور نازک ہے۔ اگر ہم کسی کی زندگی کو مصیبتوں میں ڈالیں گے
تو ایک دن ہم بھی مصیبت میں گھر جائیں گے۔

**Poet Nazeer Says:**

God Created human as a flower. He brings man to do good things on earth. Man should not prick like thorn on others and horn others to subdue people. He should not have enemity with people. Human life is like a blade of hay. If You resorts to do all they will reflect on you. What you inflict on others will return to you and burn to ashes.



# నాన్నకై అన్వేషణ

డా. టి. సుశీల,

**Physical Director**
**Govt. College for Women(A), Guntur.**

కూతురే కావాలని భగవంతుణ్ణి ప్రార్థించి
కూతురిని వరముగ పొందిన తండ్రివి నీవేనేమో నాన్నా.....
నా చిరునవ్వులలో, బుడి బుడి నడకలలో
సంతోషమే వెదకి సరిపుచ్చుకునే నాన్నా.....
నా శ్రేయస్సు వాంఛించి, క్షేమమాశించి,
క్షణమైన వీడక, కలనైన మరువక
ఆరాట పడుతున్న ఆశలే నేనుగా
మైమరచి మానాన్న మురిపెంగ నను చూస్తూ ముద్దాడె నాన్నా.....
"బంగారు తల్లి....... నా చిట్టితల్లి........
మెమరచి నిదురపో నాగుండె గుడిలోన......." అంటూ
పాటలే పాడుతూ పరవశించెడి నాన్నా.....
మా నాన్న చేయి పట్టి అడుగులో అడిగేసి
లోకమే నాన్నగా నడిచాను ఆ దిశగ
నా లక్ష్య సాధనకై తపియించె మా నాన్న
నాన్న కోరిక నెరిగి నేనెంతో శ్రమకోర్చి
నా లక్ష్య సాధనకై తుదివరకు శ్రమియించి
విజయాన్ని నే చేరి నాన్న కోరిక దీర్చి
మా నాన్న మోములో సంతోషమే చూచి
మనసుల్లనించెనే మానాన్న కూతురై
వర పుత్రికగా నే పరవశించగా

"నాకేమి కావలె నాకన్న తల్లంటూ........"

నను విడిచె మానాన్న.

కనరాని దూర తీరాలకు పయనమయ్యేను నాన్న

క్షణక్షణము మానాన్న తలపులే........

నాన్నా......నాన్నా......అంటూ

నిరంతరం తలచు చుండిన నాకు

నాన్న లేడను విషయం జీర్ణించుకోలేక......

మానాన్న కనరాక మనసు కృంగిన వేళ.......

ఒంటరిగ నేనుండి వరమడిగ నాన్నకై

మా నాన్న వరమడిగె వరపుత్రికను పొందె

వరముగా మానాన్న నాకెప్పుడు దొరకునో.........

మానాన్న వరముగా నాకెపుడు దొరకునో.........



# మహిళా....! నీకు వందనం

**Dr. N. Praveena Kumari,**
**Lecturer in Microbiology,**
**Govt. College for Women(A), Guntur.**

తన వారి కన్నా ముందే లేచి
అందరికీ అన్నీ అందించి
గడియారం ముల్లుతో సమానంగా తిరుగుతూ
ఇంటా బయటా తన బాధ్యతలను
అవిశ్రాంతంగా, అలుపెరగక చిరునవ్వుతో నిర్వర్తిస్తూ......
పంటి బిగువున శారీరక మానసిక బాధలు భరిస్తున్న ఓ మహిళా.......
లాలిత్యం నీ సహజ ప్రవృత్తి అయినా
వృత్తి నిర్వహణలో కాసింత కాఠిన్యం చూపెడుతూ
గృహిణి ధర్మాన్ని, వృత్తి భారాన్ని సరితూచుకుంటూ
ఎంత వత్తిడినయినా చిరునవ్వుతో కప్పేస్తూ.......
ఆకాశంలో 'సగం' అంటూ
ఏడాదికోసారి అంబరాన్నంటే సంబరాలను చేసుకుంటూ......
కంటికి కనిపించని ఆ...'సగ'భాగాన్ని భూతద్దంతో వెతుక్కుంటూ
'సాధికారత'ను భుజాలపై నిరంతరాయంగా మోస్తూ
దూసుకు పోతున్న నీకు, వందనం.......ఓ మహిళా.......



# నేస్తం

డా. వి. నవీన్ కుమార్,
సమాజశాస్త్ర అధ్యాపకులు,
ప్రభుత్వ మహిళా కళాశాల(స్వ. ప్ర.), గుంటూరు.

ఓ ప్రియ నేస్తమా......
నాకింకా గుర్తే మన తొలి పరిచయం.
గల గల పారే సెలయేరు లాంటి నీ మాటల ప్రవాహం
నాకు నిరంతర చైతన్య స్ఫూర్తి.
ఎప్పుడు ఎలా జరిగిందో మన తొలి పరిచయం
నిన్నా మొన్నటిలా తాజా పరిమళాలను
నా మదిలో వెదజల్లుతూనే ఉంది.
ఇప్పటికీ నీ మాటల ప్రవాహం నన్ను నడిపిస్తుంది.
ఎవరూ లేని ఒంటరి వేళ గుర్తుకొస్తాయి
నా మనసు పొరల్లోంచి నీ జ్ఞాపకాల తెరలు
నేను బాధ పడ్డప్పుడు ఓదార్చావు
నేను ఒంటరిని కాదని నాతో నడిచావు.
మిత్రమా ! నా భుజం మీద నీ చేయి
ఈ ప్రపంచాన్ని జయించినంత హాయిని చేకూరుస్తుంది.
ఓ నేస్తమా.....ఏమిచ్చి తీర్చుకొను ఈ ఋణానుబంధం
గతం నాస్తి కాదు ఓ నేస్తం.......
అది ఎన్ని తరాలైనా తరిగిపోని జ్ఞాపకాల ఆస్తి.



# మా ఊరి తిరునాళ్ళు

డి. సుష్మలత,
I B.Sc. (MSCS).

పట్నాల్లో తిరునాళ్లు అంటే ఎవరికి తెలియదు, ఒకవేళ తెలిసినా కానీ ఏమో మాటలే తప్ప అసలు నిజంగా తిరునాలంటే ఎలా ఉంటాయో తెలియదు. పల్లెటూర్లలో తిరునాళ్లు బాగా జరుపుకుంటారు. అలా జరుపుకునే ఊర్లలో మాది ఒకటి. మా ఊరు తిరునాళ్లు చాలా ఘనంగా ఐదు రోజులు జరుపుకుంటాము. ఎలా అంటే....... మాటలు వర్ణనాతీతం. మా ఊరి ఆ తిరునాళ్లకి అందరి ఇంటికీ అందరు చుట్టాలు వస్తారు. తిరునాళ్లు జరిగినన్ని రోజులు ఉంటారు. ఊరు ఊరంతా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడుపుతాం.

బోలెడు 'జెయింట్ వీళ్ళు' , బ్రేక్ డాన్స్, రంగులరాట్నం లాంటి చాలా ఆట వస్తువులు వస్తాయి. పంచదార చిలుకలు, మరమరాల లడ్డూలు లాంటి సంప్రదాయ తినుబండారాల బండ్లు చాలా ఉంటాయి. ఇంట్లో అమ్మ వాళ్ళు రకరకాల పిండి వంటలు చేస్తారు. చాలా సంతోషంగా ఆనందంగా సమయాన్ని గడుపుతాం. పిల్లలు చాలా బొమ్మలు కొనుక్కుంటారు అలాగే చాలా చాలా ఆహ్లాదంగా గడుపుతారు.

అసలు మేము తిరునాళ్లు ఎక్కడ చేసుకుంటామో తెలుసా..?, పల్నాడులో. మాది పల్నాడు ప్రాంతం. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, మాచర్ల, కారంపూడి ప్రాంతాలను పల్నాడు అంటారు. నరసారావు పేటను పల్నాటి ముఖద్వారం అంటారు. ఇవి గుంటూరు జిల్లాలో భాగం. ప్రస్తుతం పల్నాడు జిల్లా అయింది లెండి. ఆంధ్ర పల్లవులు నివసించిన ప్రదేశమే పల్లవనాడు. అదే క్రమంగా పల్నాడు అయింది.

ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధి కెక్కిన పల్నాటి యుద్ధం తెలుగుదేశ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ఇది 11 వ శతాబ్దిలో జరిగింది. శ్రీనాథ మహాకవి ఇక్కడ కొంతకాలం నివసించాడు.

మహాభారత యుద్ధం లాగానే, దాయాదులైన నలగామరాజుకు, అలరాజుకు జరిగిన యుద్ధంలో బ్రహ్మనాయుడు, నాగమ్మ ముఖ్య భూమిక పోషించారు. నాటి యుద్ధానికి సాక్షీభూతంగా నిలిచిన కారంపూడిలో "వీర ఆరాధన ఉత్సవాలను" తిరునాళ్లుగా జరుపుకుంటాము.

పల్నాటి యుద్ధంలో అమరులైన వీరుల సంస్మరణార్థం వారి ఆయుదాలకు పూజలు నిర్వహించడం, వారి పేరుతో ఆరాధనను నిర్వహించడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. అమర వీరులను ఆరాధించే సంప్రదాయం 'రోమ్' తరువాత భారతదేశంలో కారంపూడిలోనే ఉందట. గత 800 సంవత్సరాలుగా కారంపూడిలో ఈ వీరుల ఆరాధానోత్సవాలు జరుగుతున్నాయి.

కార్తీక మాసంలో (నవంబర్) వచ్చే అమావాస్య నాడు కారంపూడిలో ఉన్న 'వీర్ల దేవాలయం' పై ఎర్ర జెండా ఎగురవేసి చెన్నకేశవ మఠం పీఠాధిపతి ఉత్సవాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తాడు. పల్నాటి సీమలోని ఆచారవంతులు తమ కొణతాలను తీసుకొని కారంపూడిలోని వీర్ల దేవాలయానికి చేరుకుంటారు.

మొదటిరోజు 'రాచగావు' (మేకపోతును నోటితో కొరికి చంపడం) నిర్వహిస్తారు. రెండవరోజు 'కత్తి సేవ' చేస్తారు. ఏడేళ్ల వనవాసం తరువాత మాచర్ల రాజ్యం చేరుకున్న అలరాజును నాగమ్మ కుట్రచేసి చంపిస్తుంది. దానికి గుర్తుగా దీనిని నిర్వహిస్తారు. మూడవరోజు 'మందపోరు' ను మలిదేవాదుల పశువుల సంపదను నాగమ్మ అంతం చేసిన దానికి గుర్తుగా ఎడ్ల పందాలు ఆడతారు. నాలుగవ రోజు 'కోడిపోరు' ఉంటుంది. నాగమ్మ కుట్రతో బ్రహ్మనాయుడి పుంజు ఓడేటట్లు చేసి మలిదే వాదులను అడవులపాలు చేస్తుంది. దానికి గుర్తుగా, ఆరోజు కోడిపందాలు ఆడతారు. ఐదవరోజు 'కల్లిపాడు' అనే కార్యక్రమంతో ఈ వీర ఆరాధన ఉత్సవాలు ముగిస్తారు. ఆ రోజు చెన్నకేశవ స్వామి అందరి మీద నుండి నడిచి వెళ్తాడు అలా నడవడం చాలా పుణ్యం అని అంటారు ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం.

ఇలా ఆటలు ఆడుకోడానికి సరదాగా గడపపైకే కాక పూజా విధానంలో కూడా మా తిరునాళ్లు చాలా చాలా ఘనత వహించాయి ఈ తిరునాళ్ల ఐదు రోజులు ఇటు బ్రహ్మనాయుడు అటు నాగమ్మ వంశం వాళ్ళు చాలా నిష్టగా పూజలు చేస్తారు, వీర కత్తులు బయటికి తీస్తారు, కత్తులతో సేవ చేస్తారు.

బ్రహ్మనాయుడు మహావీరుడు, నీతిమంతుడు, అకారణంగా ఎవరికి హాని చేయడు కానీ తన జోలికి వస్తే ఊరుకోడు పల్నాటి బ్రహ్మనాయుడి వారసులు చాలా దీక్షతో ఈ ఐదు రోజులు వీర సేవ చేస్తారు. ఇది మా ఊరి తిరునాళ్ల జరుపుకునే తీరు, జరుపుకోవడానికి గల కారణం, మీరు మరిన్ని విషయాలు తెలుసుకోవాలనుకుంటే, ఆ ఆనందాన్ని మీరు స్వంతం చేసుకోవాలి అంటే మాత్రం మా ఊరి తిరునాళ్లకు రావాల్సిందే.




Palnaati Veerulu - Baalachandrudu, Brahma Naayudu, Naagamma

# స్నేహం.....

సి.హెచ్. సుధ

II B.A (HEP)

వీచే గాలిలో......

కురిసే చినుకులో.....

తడిపే నీటి చుక్కలో.....

చిగురించే ఆకులో.....

కదిలే మబ్బులో.....

ఎగసే అలలో.....

ఇలా ప్రతి అణువులో నువ్వు, నీ చిరునవ్వు నాకు గుర్తుకొస్తుంది.......

నీకై వేచిన నిరీక్షణ......

నీకై చేసిన అన్వేషణ.....

నా కనులు చేసే నీ ఆరాధన...

నా పెదవులు చేసే నీ నామస్మరణ......

దేవుడు ఇచ్చిన గొప్ప వరం.... నాకు నీ స్నేహం.....

మరువ లేనిది నీ రూపం....

మరపు రానిది నీ జ్ఞాపకం.....

అడిగింది మన పరిచయం....

నీతో నా పరిణయం.....

చేయి చేయి కలుపుదాం.....

**ఒక్కటిగా కలిసి ఉందాం......**

**నీ అడుగులో అడుగునై.........**

**నీ వేలు పట్టి జీవితాంతం నీ వెంట నడవాలి నేస్తం.......**




Smt. P. Nirmala Kumari (Vice Principal, Lecturer in Maths)




Dr. D. Madhusudhan Rao (IQAC-Co Ordinator, Lecturer in Maths)

# ఒక చిన్న ప్రేమ కథ

శ్రీవాణి
I B.Com (CA).

రాజు రమ్య ను ప్రేమించాడు. ఒక్కరోజు కూడా ఆమెను చూడకుండా ఉండలేకపోయాడు. ఒకరోజు ధైర్యం చేసి రమ్య దగ్గరికి వెళ్లి 'ఐ లవ్ యు' అని ప్రపోజ్ చేశాడు. దానికి సమాధానంగా రమ్య నవ్వి, "నన్ను చూడకుండా ఒక రోజు గడప గలవా" అని పందెం కాసింది. రాజు అలాగే అని అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

రాజుకు తెలియని విషయం ఏమిటంటే రమ్య 24 గంటల కంటే ఎక్కువ కాలం బ్రతకదు అని, రమ్యకు ఇచ్చిన మాట ప్రకారం ఒక రోజు మొత్తం ఆ అమ్మాయిని చూడకుండా గడిపేసాడు మరుసటి రోజు అమ్మాయిని చూద్దామని వాళ్ళ ఇంటి దగ్గరకు వెళ్తే అక్కడ అంతా ఏడుపులు, పెడబొబ్బలు వినిపిస్తున్నాయి. ఏమిటా అని చూస్తే ఆ అమ్మాయి చనిపోయింది.

అమ్మాయి చనిపోయే ముందు అతనికి రాసిన ఉత్తరంలో ఇలా ఉంది "నన్ను చూడకుండా ఒక రోజు ఉండగలిగావు. అలాగే ప్రతిరోజు ఉండాలని ఆశిస్తున్నాను 'ఐ మిస్ యు' నావల్ల ఏదైనా పొరపాటు జరుగుంటే నన్ను క్షమించు. ప్రేమంటే ఆకర్షణ కాదు. జీవితాంతం నిలుపుకునే అనుబంధం. దాని చుట్టూ ఆప్యాయతలు, అనురాగాలు పెనవేసుకొంటాయి. తొందరపడి తీసుకునే నిర్ణయాలు 'ఒక్కరి' ప్రేమకు దగ్గర చేస్తుందేమో కానీ, ఎందరో ప్రేమలకు దూరం చేస్తుంది. కాబట్టి ప్రేమకు ఆకర్షణకు మధ్య ఉండే సున్నిత భావాన్ని తెలిసి నడచుకో, నువ్వు ఎప్పుడు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని ఉత్తరంలో రాసి ఉంది. అది చదివిన రాజుకు కనువిప్పు కలిగింది. ఆలోచనలో పడ్డాడు. ఆత్రంగా ప్రేమ మూర్తి అమ్మ చెంతకు చేరాడు. ఊరట పొందాడు.

# Night - Poem

**Md. Zaveriya**

**III B.A (C.E)**

When the world is off
All my feelings are on,
Everyone falls asleep,
Me and Stars chasing the dreams
The world is enjoying its happiness,
My happiness has been stuck in a plan,
I’m all alone in the crowd,
Like a moon among the stars.
My eyes are just looking for something,
But I don’t want to lose the plan of mine.
It’s my night poem,
With all my plan n plan.



# నాదేశం - భారత దేశం

యం. కావ్యదీపిక
II B.Sc (FT)

నేను భారతదేశంలో పుట్టినందుకు, భారతీయురాలినైనందుకు గర్వపడతాను. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల మొట్టమొదటి దేశం. చాలా ప్రాచీనమైన, అరుదు అయిన సంస్కృతి, సంప్రదాయాలు మనము ఇక్కడ మాత్రమే చూడగలము. "ఇండియా" ఇది మనం ఆంగ్లంలో పిలేచే పేరు . ఈ పదం సింధు నది (Indus River) నుంచి వచ్చింది. ఈ పేరు రావడానికి గల కారణము మన యొక్క నాగరికరత.

మనం ప్రాచీనమైన సింధు నాగరికతకు చెందిన వాళ్ళము. సింధు లోయలో ఉండే ప్రజలను 'ఇండియన్స్' అని పిలిచేవారు. మనదేశానికి వచ్చిన పారశీకులు, గ్రీకులు ఈ పదాన్ని 'ఇండికా' గా మార్చారు. చైనా యాత్రికుడు 'మెగస్తనీసు' మనదేశాన్ని సందర్శించి మన దేశ విశేషాలను 'ఇండిక' అనే పుస్తకంలో వివరించారు. బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని పరిపాలించే సమయంలో అది 'ఇండియా' గా మారింది. విదేశీయులు మనదేశాన్ని ప్రస్తుతం 'ఇండియా' అనే పిలుస్తుంటారు.

ఈ ఒక్క దేశంలోనే మీరు అనేక మతాలు చూడవచ్చు హిందు, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, సిక్కు, జైన....... ఇలా ఎన్నో మతాలు ఉన్నాయి. ఇన్ని మతాలు వున్నా సరే అందరు ఒకే తల్లి బిడ్డల్లా ఈ 'భరతమాత' కోసం ఐక్యం అవుతారు.

భారతదేశ ఉన్నతమైన సంస్కృతి,సంప్రదాయాలలో స్త్రీ యొక్క పాత్రకు చాలా ప్రాముఖ్యత, మహోన్నత స్థానం వుంది. ఒక భార్యగా, తల్లిగా, చెల్లిగా, కుతురుగా, ఒక స్నేహితురాలిగా ఉంటూ ప్రేమ, సహనం చూపించడం తన యొక్క గొప్పతనం. అందుకే పూర్వం నుంచి మన సంస్కృతి లో అగ్రస్థానం వుంది. గార్గి, మైత్రేయి, లోపాముద్ర లాంటి స్త్రీలు వేద సూక్తాలను రచించినట్టుగా చెబుతారు.

మన పండుగలు, ఆచార వ్యవహారాలు అన్ని ప్రకృతి తోనే ముడిపడి వుంటాయి. ప్రకృతి లోని ప్రతి అణువును, ప్రకృతి లోని ప్రతి జీవిని దేవతామూర్తులుగా పూజిస్తాము. ఎందుకంటే దేవుడు సర్వాంతర్యామి. భగవంతునిచే సృష్టింప బడిన ఈ ప్రకృతి మనకి ఆరాధనీయము.

ఈ భారతమాత ఒడిలో పెరిగిన మహనీయులు ఎంతోమంది వున్నారు. ఒక బుద్ధుడు, ఛత్రపతి శివాజీ, చాణక్య, ఆర్యబట్ట, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, స్వామి వివేకానంద, గాంధీ లాంటి మహనీయులు ఈ భారత మాత ముద్దుబిడ్డలు. ఈ దేశం ప్రపంచానికి ఎన్నో నూతన విషయాలను, ఆవిష్కరణలను పరిచయం చేసింది. సున్న, ప్లాస్టిక్ సర్జరీ, ఆయుర్వేదం, బాస్మతి బియ్యం, చదరంగం వంటివి వాటిలో కొన్ని. అంతటి జ్ఞానము కేవలం భారతదేశనికి మాత్రమే సొంతం.

భారతదేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయి. ప్రతి రాష్ట్రంలో వేరు-వేరు వాతావరణాలు, 1650 పై చిలుకు భాషలు, ఆ భాషలలో కూడా విభిన్న యాసలు, ఆహారాలు, ఆచారవ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలు అన్ని చాలా ప్రత్యేకంగా, వేరువేరుగా ఉంటాయి. అయినప్పటికి కూడా ఇక్కడ ఎంత బిన్నత్వం వున్నా సరే, అంతా కలిసిమెలిసి ఒకే మాటపై నిలబడి, ఒకే బాటలో నడిచి ఏకత్వాన్ని చూపుతారు.

తక్షశిల, నలందా లాంటి మన ప్రాచీన విశ్వవిద్యాలయాలలో ఎంతో మంది విదేశీ విద్యార్థులు ఉండేవారట. ఎంతో మంది మేధావులు రాసిన కోటి పదిలక్షల తాళపత్ర గ్రంథాలు నలంద విశ్వవిద్యాలయంలో ఉండేవి. 1193 లో బక్తియార్ ఖిల్జీ ఈ గ్రంథాలయాన్నితగుల పెట్టినప్పుడు అవి కాలి బూడిద కావడానికి ఆరు నెలల సమయం పట్టిందట.

అలాగే కోహినూర్, హోప్ లాంటి వజ్రాలకు, ఎన్నో విలువైన ఖనిజానాలకు నెలవు. విదేశీయులచే అనేక దాడులకు గురైన సోమనాథ లాంటి గొప్ప ఆలయాలు. మన శిల్ప రీతులకు ప్రతీకలైన బృహదేశ్వర ఆలయం లాంటివి, సాంకేతికతకు ప్రతీకలైన ఎన్నో ఆలయాలు కూడా ఉన్నాయి. వాటిలో ఒకటి కోణార్క్ లోని సూర్యదేవాలయం. ఇందులోని

సూర్య దేవుని ప్రతిమ గాలి లో తేలుతూ ఉంటుంది. వీటి ద్వారా మనం పూర్వంనుంచి ఏంతో ఉన్నతమైన విజ్ఞానమును కలిగివున్నామని తెలుస్తుంది. అహింసే పరమావధిగా బుద్ధం శరణం గచ్చామి, ధమ్మం (ధర్మం) శరణం గచ్చామి, సంఘం శరణం గచ్చామి, అని ప్రపంచానికి ఒక కొత్త వెలుగును చూపిన దేశం, ఈ దేశం. నా భారదేశం.
















# RAIN IS'NT SAME FOR YOU AND ME

**P. Jhansi Rani**

**I B.A (SE)**

Rain is pouring

Not like waterfalls

But like my tears

Nostalgia thrashed me to the core as those of glacial gales

I'm freezing with cooped up memories in me at twilight

I am not afraid of those thunders of the sky

But afraid of these thunderous thoughts that hit me from the
Innermost

Day spring rains are more dreadful

It divulges my dejected side that is secretive in cyclic light

I crave to be insincere to this deceptive world

insomniac self! anyway bewails with trickle of blood from eyes in the lone
shadow of the moon

The grey clouds are obscuring the fire light

Oh my God! this cloud burst is coloring me blue!

Racing fearful mind, shrieking muted vocals, gloomy bleeding heart, grief
shedding eyes
Indeed rain is out pouring.



## నాకునచ్చిన కథ – 'టూత్ ఫేయిరీ'

పి. మణిదీప్తి,
II B.Com(G).

నేనీ మధ్య నిరుపమా రావినూతల గారు రచించిన కథ 'టూత్ ఫెయిరీ' ఈనాడు ఆదివారం అనుబంధం సంచికలో చదివాను. చిన్నపిల్లల అమాయక మనస్తత్వాన్ని, పెద్దల అహంకారాన్ని వివరించే కథ ఇది. ప్రదానంగా విహారి అనే ఆరేళ్ల బాలునికి, ఆయన తండ్రికి మధ్య నడుస్తుంది. ఇందులో ఉన్న పాత్రలు కూడా వీరిద్దరే. ఇది తండ్రికి కొడుకుకి జరిగే విశ్లేషణాత్మక సంభాషణ. సహజంగా చిన్నపిల్లలకు స్కూల్లో టీచర్లు చెప్పిందే వేదవాక్కు. తమ తోటి పిల్లలు చెప్పిందే నమ్ముతారు. అలాంటి మనస్తత్వం మనం చాలా మంది చిన్న పిల్లల్లో చూస్తుంటాము. అలాంటి పిల్లవాడి కథే 'టూత్ ఫేయిరీ'.

సహజంగా చిన్నపిల్లలకు ఆరు, ఏడు ఏళ్ల వయసులో పాలపళ్ళు ఊడిపోతుంటాయి. అప్పుడు వారు తమకు తిరిగి పళ్ళు వస్తాయో, రావో అనే ఆందోళనలో ఉంటారు. ఇంతకుముందు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో తాతయ్యలు, అమ్మమ్మ, నానమ్మలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే మాటలు చెప్పేవారు. ఇప్పుడున్న అతి చిన్న కుటుంబాల్లో ఈ అవకాశం లేకుండా పోయింది. ఇంగ్లీషు మీడియం చదువుల మూలంగా భారతదేశం లోకి ప్రవేశించిన 'టూత్ ఫేయిరీ' ఆ బాధ్యతను తీసుకున్నాడు.

'టూత్ ఫేయిరీ' పిల్లల ఊహాల లోంచి పుటిన ఒక నమ్మకం. తమకు పన్ను ఊడిపోయినప్పుడు దానిని రాత్రి పడుకునేముందు దిండు కింద పెడితే 'టూత్ ఫేయిరీ' దానిని తీసుకొని డబ్బులు, చాక్లెట్లు, గిఫ్ట్ లు లాంటివి ఇచ్చి వెళతాడని స్నేహితుల ద్వారా తెలుసుకున్న విహారి, తనకు ఊగుతున్న పన్ను ఎప్పుడు ఊడిపోతుందా అని ఎదురు చూస్తున్నాడు. 'ప్రాక్టికాలిటీ' ని విశ్వసించే అతని తండ్రి 'టూత్ ఫేయిరీ' అనేవాడే లేడు నువ్వు అలాంటివి నమ్మొద్దు అని కొడుక్కి చెబితే ఆ పిల్లవాడు మాత్రం నా స్నేహితులకు 'టూత్ ఫేయిరీ' వచ్చి బహుమతులు ఇచ్చి వెళుతున్నాడు, వాళ్ళు మాకు వాటిని చూపిస్తున్నారు, నాకూ బహుమతులు ఇస్తాడు అంటూ గొప్పగా చెబుతుంటాడు. తనకూ పన్ను

ఊడిపోయింది. దానిని దిండు కింద పెట్టి తనకు 'టూత్ ఫేయిరీ' ఇచ్చే బహుమతుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు చిన్నారి విహారి.

చిన్నప్పుడు ఆ అబ్బాయి తండ్రి తన స్నేహితులు పుస్తకాలలో 'నెమలి ఈకలు' పెట్టుకొని వాటికి 'పెన్సిల్' పొట్టు వేసి, అవి పెరుగుతున్నాయి అని, పిల్లలు పెట్టాయని చెబుతుంటే వారి అజ్ఞానాన్ని చూసి నవ్వుకునే వాడు. అలాంటిది తన కొడుకు ఇప్పుడు అలాంటి నమ్మకాలను కలిగి ఉండటం అతనికి నచ్చలేదు. ఎలాగైనా సరే కొడుకుకు 'టూత్ ఫేయిరీ' ఒక మూఢ నమ్మకం అని నిరూపించాలి అనుకున్నాడు. భార్యకు కొడుకు పన్ను పెట్టిన దిండు కింద ఎలాంటి బహుమతులు పెట్టకూడదని హెచ్చరించాడు.

దిండు కింద బహుమతులు లేకపోవడాన్ని చూసుకొని కొంచం నిరాశకు గురైనా, కొడుకును మార్చాలనే పట్టుదలతో "నీ ఫ్రెండ్స్ లో ఎవరైనా 'టూత్ ఫేయిరీ' ని చూశారా" అని ప్రశ్నించే తండ్రికి అది నిజం కాదు అని చెప్పే తండ్రికి, విహారి "'టూత్ ఫేయిరీ' ఈ రోజు చాలా busy గా ఉండి ఉంటాడు రేపు వచ్చి బహుమతులు ఇస్తాడు" అంటూ నమ్మకంగా చెబుతుంటాడు. ఇలా రోజులు గడుస్తున్నాయి 'టూత్ ఫేయిరీ' బహుమతులు ఇవ్వట్లేదు, తండ్రి లేదు అని చెబుతూనే ఉన్నాడు, కొడుకు నమ్మకంగా తండ్రికి ఈరోజు రాత్రికి వస్తాడు అని నచ్చ చెబుతూ 'టూత్ ఫేయిరీ' కోసం నమ్మకంగా ఎదురు చూస్తూనే ఉన్నాడు.

ఈ క్రమంలోనే వినాయక చవితి పండగ వచ్చింది. పూజ అయిపోయాక, ప్రసాదాన్ని కొడుకు చేతిలో పెట్టి కళ్ళకు అద్దుకొని తినమంటాడు. ఎందుకు కళ్ళకు అద్దుకోవాలని ప్రశ్నిస్తాడు తండ్రిని, అతడు "ప్రసాదం భగవంతుడు తినగా మిగిలింది కదా అందుకే కళ్ళకు అద్దుకోవాలని" చెబుతాడు. దానికి విహారి "దేవుడు తింటున్నాడని నీకెలా తెలుసు, తింటున్నప్పుడు నువ్వు చూశావా" అని అమాయకంగా ప్రశ్నిస్తాడు.

ఆ మాటతో తండ్రి 'రియలైజ్' అవుతాడు. దేవుడే విహారి చేత అలా అడిగించి కళ్ళు తెరిపించినట్టుగా భావిస్తాడు. నేను దేవుణ్ణి నమ్మి నిజమని ఎలా కొలుస్తున్నానో, వాడికీ 'టూత్ ఫేయిరీ' అలాగే కదా అనుకుంటాడు. చిన్న కష్టం వస్తేనే ధైర్యం కోసం దేవుణ్ణి తలచుకుంటాము. అలాంటిది మొదటిసారి పన్ను ఊడిన భయం, నొప్పి, మళ్ళీ ఇంకో పన్ను వస్తుందో రాదోననే దిగులు లాంటి వాటిని 'టూత్ ఫేయిరీ' మరిపిస్తుంటే, తనని నమ్మడంలో విహారి తప్పేముందని భావిస్తాడు. ఆరోజు రాత్రే దిండుకింద వంద రూపాయల నోటు, తాను

ఎంతమంచి అబ్బాయో చెబుతూ ఆలస్య మైనందుకు 'సారీ' చెబుతూ ఉత్తరాన్ని కూడా పెట్టాడు తండ్రి.

తెలియని విషయాలను ఎవరి నుండి అయినా నేర్చుకోవచ్చు అనే సందేశాన్ని ఇచ్చే కథ ఇది. ఎవరి నమ్మకాలు వారివి, ఎవరి విశ్వాసాలు వారివి. మన నమ్మకంతో , విశ్వాసంతో ఇతరులకు ఇబ్బంది కలగట్లేదు అనుకున్నప్పుడు మనము వారి నమ్మకాలను, విశ్వాసాలను గౌరవించడంలో తప్పులేదని చెప్పే మంచి కథ 'టూత్ ఫేయిరీ'.






# తెలుగు తల్లికి అచ్చుల హారం

షేక్ వసీమా,

III B.Sc (BZC - EM).

అమ్మ భాష, ఆది భాష

ఇంపుగా మాట్లాడే భాష

ఈశుని స్తోత్రం చేసే భాష

ఉత్తేజాన్ని నింపి, ఉరకలెత్తించే భాష

ఊరడించి బాధలు మరిపించే భాష

ఎక్కడున్నా నేనున్నానని భరోసా ఇచ్చే భాష, మా తెలుగు భాష

ఏమని చెప్పను నా తెలుగు భాష యొక్క ఘనత

ఐక్యమత్యంగా ఉంటూ తెలుగులోనే మాట్లాడుతూ

ఒరుల భాషను నేర్చుకుంటూ

ఓడిపోకుండా తెలుగు భాషను కాపాడుకుంటూ

ఔరా యని తీయని తెలుగు పలుకుల తేనియలును ఆస్వాదిస్తూ

నలు దిశల తెలుగు భాష యొక్క ఘనతను చాటి చెబుదాం

అంబరమంటిన సంతోషంతో

తెలుగు భాషను అందలం ఎక్కిద్దాం

అంతఃపురంలో తెలుగుతల్లికి మహారాణిగా పట్టాభిషేకం చేద్దాం.



# 'అమ్మా'యి

వి. మోహన పావని,

II B.Sc (MZC).

ఈ ప్రపంచంలో ఒక్క ఆడపిల్ల మాత్రమే

మోయలేనంత బరువుని, భారాన్ని

ప్రేమను, కష్టాన్ని, బాధలను మోస్తుంది.

ఒక అమ్మ తొమ్మిది నెలలు తన కడుపులో మోసే బరువు 42 'డెల్సియస్'

ఇది ఆక్సిడెంట్ లో యాభై అయిదు ఎముకలు విరిగినప్పుడు

వచ్చేంత నొప్పికి సమానం.

బిడ్డ పుట్టాక, ఆ బిడ్డ చిరునవ్వు చూసి

తను పడ్డ కష్టాన్ని మర్చిపోతుంది.

ఆ బిడ్డకోసం కొత్త బాధ్యతలను ఆనందంగా స్వీకరిస్తుంది.

వారిని ప్రయోజకులను చేయడంలో

ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొంటుంది.

అందుకే ప్రతీ స్త్రీని అమ్మలా భావించి గౌరవించాలి.

కన్న తల్లిని, కట్టుకున్న భార్యను

తోడబుట్టిన అక్కాచెల్లెళ్లను, కన్న కూతురిని ప్రేమించాలి.

ఇంటికి దీపమైన అమ్మాయిలను ఆదరించాలి, అభిమానించాలి

అప్పుడే ఇంటికి వెలుగు, దేశానికి వెలుగు, ప్రపంచానికి వెలుగు.

# అమృత స్వాతంత్ర్యం

వి. డోలా సాయి రమ్య
I B.Sc

ఆగస్టు 15వ తేదీ మనం ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాము. ఇది ప్రతి భారతీయుడు జరుపుకోవాల్సిన పండుగ. ఈ పండుగను భారతీయులు ఎక్కడ వున్నా జరుపుకోవాల్సిందే, నాటి వీరుల త్యాగాలను తలచుకోవాల్సిందే. ఈ భారతదేశంలో ఎన్నో కులాలు, మతాలు, జాతులూ ఉన్నాయి. వాటికి అతీతంగా ప్రతీ భారతీయుడు స్వగర్వంగా జరుపుకునే పండుగ స్వాతంత్ర్య దినోత్సవం.

స్వాతంత్రం అంటే - ఒక దేశాన్ని పరుల పాలన, ఆక్రమణ నుండి విముక్తి చేసుకోవడమే. డెబ్బై అయిదు ఏళ్ళ కిందట అనగా 1947ఆగష్టు 15 న మన భారత దేశము స్వాతంత్ర్యం పొందిన రోజు. ఎందరో. మహాను భావుల త్యాగం వలనే మనకు ఇప్పటి స్వాతంత్రం లభించింది. .

మన భారతాదేశాన్ని బ్రిటిష్ వాళ్ళు దాదాపు 200 సంవత్సరాలు పరిపాలించారు. ఈ పరిపాలనలో మనకి ఎంతో అన్యాయం జరిగింది. మన దేశంలో మనమే బనిసలుగా" ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది బరించ లేనిదిగా మారింది. అందుకే ఆ అన్యాయాన్ని ఎదిరించేందుకే తిరుగుబాటు బావుటా ఎగరేయాల్సి వచ్చింది.

మన భారతదేశాన్ని బ్రిటిష్ వాళ్ళ కన్నా ముందు మొఘలులు లాంటి విదేశీయులు పరిపాలించారు. మనం వారందరి పాలనకు విసిగిపోయి ఉన్నాము. అలాంటి తరుణంలో బ్రిటిష్ వాళ్ళు వ్యాపారం కోసం 'ఈస్ట్ ఇండియా కంపనీ' పేరుతో భారతదేశం లోకి ప్రవేశించారు. మన మధ్యే చిచ్చు పెట్టి మెల్లమెల్లగా చాప కింది నీరులా ఒక్కో రాజ్యాన్ని ఆక్రమించుకోవడం మొదలు పెట్టారు. రాజ్యసంక్రమణ సిద్ధాంతం, లాంటి చర్యల వల్ల పూర్తి భారత దేశాన్ని హస్తగతం చేసుకున్నారు. రత్న గర్భ అయిన మన భారత దేశాన్ని పూర్తిగా దోచుకోవాలని

పథకం పన్నారు.  దేశంలో ఉన్న సంపదనంతా మన దేశం నుంచి వాళ్ళ దేశానికి తీసుకొని వెళ్ళిపోయారు. ఈ విధంగా మొదలైన అరాచకం దాదాపు 200 సంవత్సరాలు సాగింది.

1857 లో మెట్టమెదటి సారిగా సిపాయిల తిరుగుబాటుతో ఎందరో మహావీరులు ఈ ఉద్యమంలో కాలు కదిపారు. ఝాన్సీ లక్ష్మీభాయి, తాంతియాతోపే ఎందరో మహావీరులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణ త్యాగం చేశారు. అప్పుడు మొదలైన ఆ ఉద్యమం 1947 లో స్వాతంత్ర్యం వచ్చేవరకు కొనసాగింది.

గాంధీ గారి నేతృత్వంలో సాగిన ఈ ఉద్యమంలో జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సరోజినీ నాయుడు, అనిబిసెంట్  లాంటి వారు అలుపెరుగని పోరాటం చేశారు. భగత్సింగ్, సుఖవీర్ లాంటి ఎందరో వీరులు ప్రాణత్యాగం చేశారు.

అలాంటి వీరుల త్యాగాన్ని మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. వారి అడుగుజాడలలో నడుస్తూ దేశాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరమూ ఉంది. భరతమాత ముద్దుబిడ్డలుగా ఇది మన కర్తవ్యం. 'ఎందరో వీరుల త్యాగ ఫలం మన నేటి స్వేచ్ఛకే మూల బలం' అన్నారు ఓ కవి, ఆ స్వేచ్ఛను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది.

**Project Submitted to –**

**The Department of English.**



# స్వేచ్ఛ

**G. Rani**
**I B.Sc**

స్వేచ్ఛ 10 సంవత్సరాల వయసు గల ఒక చిన్నారి. తను తల్లిదండ్రులతో కలిసి అమెరికాలో నివసిస్తుంది. తన తండ్రి కమల్ నారాయణ్ బాగా చదువుకుని, ఉద్యోగం చేస్తూ అమెరికాలలో స్థిరపడిన ఒక భారతీయుడు. అయితే వేసవి సెలవులు రావడంతో, కమల్ నారాయణ్ స్వేచ్ఛ ను భారతదేశంలో ఉన్న తన తండ్రి మహేంద్ర నారాయణ్ ఇంటికి పంపించారు. ఈయన విశ్రాంత సైనిక అధికారి (Retired Military Officer). వీరు భారత సైన్యంలో విశిష్ట సేవలను అందించి రిటైర్డ్ అయిన తరువాత ఢిల్లీ లో స్థిరపడ్డారు.

తాతగారింటికి వచ్చిన తరువాత ఒక రోజు స్వేచ్ఛ ఆడుకుందామని బయటకు వచ్చింది. ఇంటి బయట కొంతమంది పిల్లలు జాతీయ జెండాను తమ స్వహస్తాలతో తయారు చేస్తున్నారు. స్వేచ్ఛ వారి దగ్గరకు వెళ్ళి మీరు ఏమి చేస్తున్నారని ప్రశ్నించింది. ఆ పిల్లలు మా స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. అందుకోసం జాతీయ జెండాను తయారు చేస్తున్నామని చెప్పారు. “అయినా నువ్వు అమెరికా నుండి వచ్చావు కదా! నీకేమీ తెలియదులే” అని స్వేచ్ఛను వెళ్లిపొమ్మన్నారు.

అది విని బాధపడిన స్వేచ్ఛ తన తాతగారి దగ్గరకు వచ్చి జరిగిందంతా చెప్పి ఏడ్చింది. తన తాత గారిని జాతీయ జెండా అంటే ఏమిటి? స్వాతంత్ర్య దినోత్సవం అంటే ఏమిటి? ఎందుకు ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు ? అసలు ఎలా జరుపుతారు ? అని ప్రశ్నించింది. ఇదంతా నాకు ఎందుకు తెలీదు అని బాధపడింది.

ఆ ప్రశ్నలు విన్న తాతగారు కొంతసేపు మౌనం వహించి ఆలోచించారు. స్వేచ్ఛ అడిగిన ప్రశ్నకు ఈ విధంగా సమాధానం ఇచ్చారు. “స్వాతంత్ర్య దినోత్సవాన్ని పిల్లలు మాత్రమే కాదు, మొత్తం భారతదేశంలోని ప్రజలందరూ జరుపుకుంటారు”. అంటాడు ఆ మాటకు “భారతీయులంటే ఎవరు” అని ప్రశ్నించింది.

అందుకు తాతగారు “భారతీయులు అంటే ఈ భారతదేశానికి చెందిన ప్రజలు. ఈ భారతదేశంలో ఎన్నో రకాల మతాలు, కులాలు, సంస్కృతులు వేరు వేరు సాంప్రదాయాలు కలిగి వారు ఉన్నారు. అయినా అందరూ కలిసిమెలిసి ఉంటారు. ఒకరిని ఒకరు గౌరవించుకుంటారు. అందుకే మన దేశాన్ని ‘భిన్నత్వంలో ఏకత్వం’ కలిగిన దేశంగా ప్రపంచదేశాలు కీర్తిస్తాయి”. అనిచెప్పాడు

“బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయులు పోరాడి తెచ్చుకున్నదే స్వాతంత్ర్యం. ఎన్నో బలిదానాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ. దానికి గుర్తుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతదేశ ప్రజలందరూ ప్రతీ సంవత్సరం ఆగస్టు 15 న ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. గాంధీ, ఆజాద్, భగత్ సింగ్, లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, సర్దార్ పటేల్ లాంటి ఎందరో వీరుల త్యాగాలను స్మరించుకుంటాము. వారి గొప్పతనాన్ని ముందు తరాలకు తెలియజేస్తాము”. అని స్వాతంత్ర్యం యొక్క గొప్పతనాన్ని వివరించారు.

“ఎంతో ఆలోచించి పింగళి వెంకయ్య గారు త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. ఇందులోని కాషాయ రంగు త్యాగానికి గుర్తు. తెలుపు మన ప్రవర్తనను నిర్దేశించే వెలుగుకు, సత్యానికి గుర్తు. ఆకుపచ్చ రంగు మట్టితో మనకున్న అనుబంధానికి గుర్తు, సస్యశ్యామలానికి చిహ్నం. అశోకచక్రం ధర్మ పాలనకు గుర్తు. సత్యం ధర్మం అనేవి ఈ పతాకం కింద పనిచేసే ప్రతి ఒక్కరి నియమాలు కావాలని ఉద్దేశ్యంతో రూపొందించ బడిందే మన జాతీయ పతాక”. అంటూ తన మనవరాలికి జాతీయ జెండా గొప్పదనాన్ని తెలియజేశారు. ఆ జెండాను గౌరవించాల్సిన తీరును విడమరిచి చెప్పారు ఆ చిన్నారికి అర్థం అయ్యే రీతిలో. ఈ 75 ఏళ్ళలో ఈ భారతదేశం సాధించిన ఎన్నో విజయాలను సాధించిన ప్రగతిని, సాధించాల్సిన ఉన్నతిని వివరించారు.

అంతా విని అర్థం చేసుకున్న స్వేచ్ఛ భారతదేశ ఔన్నత్యాన్ని, జాతీయ జెండా గొప్పదనాన్ని తెలుసుకుని, తనే సొంతంగా ఒక జాతీయ జెండాను తయారుచేసి తనను ఎగతాళి చేసిన ఆ పిల్లలకు చూపించి, నేనూ భారతీయురాలినే ( I'm an Indian) అని

చెప్పుకొచ్చింది. ఆ తరువాత స్వాతంత్ర్య వేడుకలు జరుగుతున్న ఎర్రకోటకు తాతగారితో కలిసి వెళ్ళింది. రెపరెప లాడుతున్న మువ్వన్నెల పతాకానికి ఆనందంగా, గర్వంగా ఆనంద బాష్పాలతో తలఎత్తి సెల్యూట్ చేసింది. తాతగారితో కలిసి.

జైహింద్.

**Project Submitted to –**

**The Department of English.**





# మహిళ

వి. నవీన,

B.Sc (FSZBC).

మానభంగపు పర్వాలు భారత భూమి ఖ్యాతిని
నేల కూల్చక మునుపె
 సైన్యమై, ప్రళయమై
నవయుగ నిర్మానానికి
పునాదివై వెలిగిపో.
ఆడదంటే
ఆటబొమ్మకాదు, ఆది పరాశక్తివని
ఓర్పె కాదు,
నేర్పు కలదానివని
తెలుపుపో......తరలిపో.....ఓ మహిళా!



# STUDY PROJECT – 'SUGALI LANGUAGE'

**Siva Naga Lakshmi,**

**Sindhu Nanditha,**

**Swetha Bai,**

**SK. Salma,**

**Bhima Bai,**

**I B.Sc (BZC).**

## Lambadi Language history

## Objective of the Study of Sugali Language is:

- To know the history and importance of Sugali language
- To create an awareness about Sugali language
- To understand the wide spread of Sugali language
- To list out the vocabulary of Sugali languages

## Introduction:

Banjaras were historically pastoralists trades Expert breeders and transporters of goods on the Island of India for which they used boats, camels, Oxen, Donkeys and sometimes scarce horse and controlled large section trade and economy. The mode of transport depended upon the terrain.

In 19th century, the British officials under the colonial authority brought the community under the preview of criminal tribes out of 1871

The states of the banjaras a designated criminal tribe continued until after the independence of India when the repeal of the Criminal tribes act caused them to be classified as detoxified tribes.

Some of the Southern Indian Banjaras practise a tradition of Celebrating a special pooja Called "GHAR GHAR ER POJA". In which Banjara worship Tulja Bhavani goddess and "Cheetala Yaadi" goddess and Perform animal sacrifice and worship, the God kneehole night and invite all the relatives for the feast.

Banjaras Speak Gour Boli also called Lambadi and Banjari. It belongs to the Indo Aryan groups of languages. As Lambadi has no Script, it is either written in Devanagari script or in the Script of the local language such as Telugu or Kannada. Many banjaras are bilingual or

multilingual adopting the predominant language of their surroundings, but some banjara population persist with their traditional language.

Banjara language is spoken in Andhra Pradesh. In Rajasthan, Western part of Madhya Pradesh and also North West Gujarat, the nomadic people are usually described of the class from Banjan Founder of Banjara.

Banjara India, products of Banjara, founded by 'Deepesh Parswani' in 2014 has become a leading Seller on all leading e-commerce marketplace. It sells unique kind of products like Embroidered Dupattas, Chaniya Cholis, Jackets, Skirts, Leggings, Dress Materials, Bags etc.



## The Special features & Banjara tribe:

The Special features of banjaras tribe is that they are migrate from one place to another and they are doing Shifting Cultivati



## Story of Tulja Bhavani

While performing the penance the demon known "KUKUR" tried to disturb her penance during which the Goddess Came to the aid of 'Anubuti' and killed the demon "KUKUR". From that day onwards Goddess Bhavani Came to be know as Tulja Bhavani. The main entrance of the temple bears the name of Sardar Nimbalkar.

Importance & Lambadi language

Lambadi, Labanki or Banjari is a language spoken by the once nomadic Banjara people across India and it belongs to Indo- Aryan group of languages. The language does not have a native Script.

## Lambadi famous Song:

Ye Vireno Ye Vireno...

Female : Vireno Bai Bai kechi

Bai Na kai dechi? (2 times)

Vereno athae jawani.

Joda keti bhandochi ?

Male : Bai thare Sagain all Aacho cha

Sarakaari Jabewall cha

Bai Aena lejaaye Walo' Acho cha

Raazi padago cha ||Vireno||

Female: ye vireno aachese Na laayesa ye virene Goresen Dhund esa

Vireno aangevo Jagaaiwab Kaalo cha Ko Dhalo cha? ||2||

Vireno to laaro jako Sagacinato

Byaacha ko Bako Cha? ||2||

## Language of Sugali and its meaning in English

| LAMBADI | ENGLISH |
|---|---|
| Ram Ram | Hi/Hello |
| Ma | I/Me |
| Maar | Mine |
| Taar | Yours |
| Thandro/Maati | He |
| Thandri/Beere | She |
| Vo | They |
| Hum | We |
| Tu | You |
| Yaadi / Ya/ Maradi | Mother |
| Baapul /Ba/ Maraap | Father |
| Bhiya | Elder Brother |
| Bhai Bhat | younger brother |
| Bai | Elder Sister |
| Bhen | Younger sister |
| Nankya Bala | Small baby |
| Dada | paternal grand Father |
| Dadi | paternal grand Mother |
| a Pan | Us |
| Chori | Girls |
| Chara | Boy |
| lakshmi kath cha? | Where is lakshmi? |
| chori ghar ema cha | She is at home? |
| Chori kai kari cha? | what is she doing |
| I chovi ram ri cha? | She is playing? |
| Kotra kha rocha | Dog is eating? |
| Chori maarabhen | She is my Sister |
| Taar viya vemalich Ka | Are you Married |
| e kanna haiv | when did this happen mom |
| Aaj parbati hai veg | It happened this morning |
| Kai | Hey |
| Ka | Tell me |

| LAMBADI | ENGLISH |
|---|---|
| Taar thaali na table e upar Mel | Keep your plate above the table |
| Aa x jo | Come x Go |
| Maya, maar laar da | Maya, Came with me! |
| Tu maijo | you go inside |
| Jami seelo vetti | The floor was old |
| Pani Masad taato vetti | The Water was very hot |
| Mai x bhar | In x out |
| Hum khana khaeyn bhar jhara | We are going out to eat food |
| Vajalo x Andharo | Light x Dark |
| Nagan ema noon kam cha | Salt is less in |
| Man panchadara dha | Give me Some Sugar |
| TU Nasad acho chori chi | You are very good girl |
| Tu balla kaam kar nu ni | you should not do bad work |
| Maar pet bharo cha | My stomach is full |
| Kaicheela thalo cha | The bag is empty |
| Chaya bakal Vagade kal | Chaya open the door |
| Chaya bakal ghaal | chaya close the door |
| Man Saasi kamchu | Tell me the truth |
| Ma labani kuni | I will not tell lie |
| Maar Kunas hav | Which one is mine |
| Taar pasand rang kungsa | Which is your favourite colour |
| Hum Kath cha | Where are we ? |
| ttum museum ema cha | We are at the museum |
| Tu kath geeti | Where you had gone |
| Ma books learn geeti | I had go gone to buy books |
| Taar ghar kath cha | Whare is your house |

## Conclusion:

India has 22 recognised languages and 6000 above widely spoken Languages and many languages are existing. One among them is Gouri boli Language, the Banjaras language. This is widely Spoken in A.P, Telangana, Rajasthan.

## References:

Wikipedia https://en.m.wikipedia. Image Godness org. (Image Godness)

https:ll images, app.googl/swkrigdd folkRC (Image Traditional of Banjara FE7A)

https://images.app.goo.gl/NxTxA6TICL7B7hj7

Song https://youtube/ 70901XE1AJY (Song)

**Project Submitted to – The Department of English.**

# MAKARA SANKRANTHI CELEBRATIONS IN MY HOME

**T. Sunitha**

**II B.SC (MSCS)**

**MAKARA SANKRANTHI** is celebrated when sun moves into the Capricorn zodiac. It is celebrated every year on the 14th of January except in leap years when it is celebrated on the 15th. It is also an occasion when the famous Kumbh Mela takes place.

This year, I celebrated greatly for the three days of Bogi, Sankranti and Kanuma with my family Members.








## DAY-1 - BHOGI

On the day of Bogi, in the morning at 4 A.M. made a Bonfire and is aimed at getting rid of the old and negative things from your life and focusing on new beginnings.

We drew Rangoli at the entrance of the house. Most of it was drawn by me. I drew a pot, Sugarcanes of two sides of the pot, two kites and a diagram of Haridasu with a cow. I also drew a hen (Kodi Pandaalu) a game played by the villagers with betting.

We went to the temple, wore new clothes and visited the fair. My mom cooked pongal with dry fruits. It was very tast. Some other Sankranti food items like Chakli, Ariselu, Chekkalu were sent by my relatives. These are very crispy fried snack.

## DAY - 2 - SANKRANTHI (the main festival day)

On the eve of Sankranti, we made the sacred cow dung cakes, and put those dung cakes on the Rangoli. A Diya (lamp), on the dung cakes, was lighted and we further decorated it with some flowers.

In addition to worshipping Lord Sun through Surya puja and Lord Shani on that day, Gayathri mantra was also recited. My Mother performed puja and lighted benzoin resin family members who passed away.

After that, we played Dandiya Dance with the neighbours and enjoyed a lot by picking some (photo shoot) pics of ours.

## DAY-3 - KANUMA

Kanuma, the third day of Sankranti was celebrated with my family traditional fervour and joy. We had a feast with family members and relatives with different food items like Pulav, Chicken curry, Mutton curry, Curd, and finally ended with Gulab jamun.

Finally I can say that I enjoyed a lot with my family members and neighbours of our area by decorating the house colourfully with flowers and mango leaves performing dances, flying kites and last but not the least with a feast of good food for our relatives.

**Project Submitted to –**
**The Department of English.**



# POETRY

**Ch. Divya Sri**

**I B.Sc**

You sacrificed,
You struggled,
For our generations.
The British said,
"Self-Rule comes from patience"
But you said,
No one need to give us
You Break formation,
And form a troop of your own.
You inspired everyone by your slogan,
"…give me your blood I will give you Freedom…"
You terrorized Britons
Finally, your dream came true,
But you are not here…
We will remember you forever
As our dear Netaji
Jai Hindi Jai Hind Jai Hindi.

**Poetry Submitted to –**

**The Department of English.**



# ఎగురుతుంది మన జెండా

S. Pavani
I. B.Sc

ఎర్రకోటపై రెపరెపలాడుతు “ఎగురుతుంది మనజెండా"
అమర వీరుల శ్వాసను గాలిగ మార్చి "ఎగురుతుంది మన జెండా”
నీది నాది అనే ఆలోచనను మార్చి మనది అనే
ఐకమత్యాన్ని పెంచి “ఎగురుతుంది మన జెండా”
బాధలను భరించి, అవమానాలను సహించి
అణచిన వారిని హరించి, బానిస సంకెళ్ళు తెంచి
భారత ఖ్యాతిని పెంచి “ఎగురుతుంది మన జెండా”
ఎన్ని మతాలు ఉన్నా, కులాలు ఉన్నా
అందరు ఒకటేననే సందేశమిస్తూ “ఎగురుతుంది మన జెండా”
స్వేచ్ఛ స్వాతంత్రంలోని ఆనందాన్ని పంచి
ఆకాశంలో ఆనందంగా “ఎగురుతుంది మన జెండా "
భారత వీరుల ఆశలను, ఆశయాలను జయించి
ఆకాశపు వీధిలో అందాల ఆనంద తారల
వెలుగులు చిమ్ముతూ “ఎగురుతుంది మన జెండా"
మన ఆలోచనల అభివృద్ధి సోపానాలను
ఒక్కటొక్కటిగా అధిరోహిస్తూ “ఎగురుతుంది మన జెండా”
పంజరాలను చీల్చిన పావురాల వలె
ఆకాశంలో వెన్నెల పంచే చంద్రుని లాగా
"ఎగురు తుంది మన జెండా ! ఎగురుతుంది మన జెండా”.



Project work submitted to Dept. of English.

# స్త్రీ

ఓ. స్వరూప రాణి
II బి.ఏ (ఎస్.హెచ్.టి)

తనకు మించిన భారం
అయినా మోస్తుంది....
ఎముకలువిరిగేంత నొప్పి
అయినా భరిస్తుంది....
అలసట కలిగించే పనులు
అయినా చేస్తుంది....
హృదయాన్ని గాయపరచినా ప్రేమనే చూపిస్తుంది....
ప్రతి ఒక్కరి బాధ్యతలు
తనదై పంచుకుంటుంది....
ప్రతి అవసరాన్ని గుర్తించి,
కావలసినవి అందిస్తూ,
నిరంతరం శ్రమించే
మహిళలందరికి...మహిళా దినోత్సవ శుభాకాంక్షలు....



# సింగినాదం జీలకర్ర

యు. బాలజ్యోతి,
III B.Com(G).

నేను మా నానమ్మ దగ్గర ఎక్కువగా వినే సామెత సింగినాదం. "నేను దేని గురించైనా వాదిస్తూ ఉంటే, చాల్లే.....సింగినాదం అని, ఏంటా సింగినాదం మాటలు అనీ, సింగినాదం చేయకూ అనీ అంటూ ఉండేది. చెవులకు ఇంపుగా ఉన్న ఆ పదం నాకెంతో నచ్చింది. సింగినాదం అంటే ఏంటి నానమ్మ అంటే మూతి విరిచేది, మొహం తిప్పుకునేది. ఏంటో చెప్పేది కాదు. ఎన్ని సార్లు అడిగినా ఇదే వరుస. చివరికి నాకు తెలిసింది ఏమిటంటే ఆమెకు కూడా దానికి అర్థం తెలీదని, కానీ నేను వాదన పెట్టుకున్న సందర్భంలో మాత్రం ఆ సామెతను ప్రయోగిస్తుందని అర్థం అయింది. .

అదేంటో తెలుసుకుందామనే కుతూహలం నాతోపాటే పెరిగి పెద్దదయింది. ఒకసారి ధైర్యం చేసి మా తెలుగు టీచర్ ని అడిగితే, వివరంగా చెప్పారు. దాన్ని జాతీయం అంటారట. జాతీయం అంటే ఒక జాతి ప్రజల సంభాషణలో స్థిరపడిపోయిన నానుడులు. నానుడి అంటే ప్రజల నోటిలో నానుతు ప్రచారంలో ఉన్న సమాచారం. నాలా తెలుసుకోవాలనే కుతూహలం ఉన్నవాళ్ళ కోసం దానిని ఇక్కడ వివరిస్తాను.

ఇంతకీ ఆ సామెత పూర్తి రూపం 'సింగినాదం జీలకర్ర'. సింహనాదం అంటే పెద్ద ధ్వని అని అర్థం. 'సింహనాదం' గ్రామీణ జానపదుల నోళ్లలో పడి 'సింగినాదం' గా మార్పు చెందిందట. 'సింహనాదం' చేయడానికి ఉపయోగించేది బాకా లాంటి పెద్ద వాద్య పరికరం. ఇది నేడు మనం వాడుతున్న సన్నాయిలా కొంచం వంపు తిరిగి, మొదలు సన్నగా, చివర కాస్త పెద్దగా, ఉంటుందట. పూర్వం అయితే పశువుల కొమ్ములతో దీన్ని తయారు చేసేవారట.

ఇంతకీ ఆ సింగినాదానికీ, జీలకర్రకు సంబందం ఏమిటీ అంటారా...... పూర్వం మహమ్మదీయ వర్తకులు ఆంధ్ర ప్రాంతానికి వచ్చినప్పుడు తమ రాకను తెలుపుతూ, దీనిని

ఊదేవారట. ఆ వర్తకులు తెచ్చిన పడవలలో ఎక్కువగా జీలకర్ర, బెల్లం లాంటివి ఉండేవట. పెద్దగా ఇతర సరుకులు ఉండేవి కావట. అవసరం ఉన్నవాళ్లు సరుకులు వచ్చిన విషయం ఆ నాదం (Sound) ద్వారా తెలుసుకొని కొనుక్కోవడానికి సంతకు వచ్చేవారు.

జీలకర్ర లాంటి చిన్న చిన్న వస్తువుల కోసం పెద్ద పెద్ద ధ్వనులు చేసేవారు కాబట్టి, చిన్న విషయానికి పెద్దగా వాదన చేస్తే "సింగినాదం జీలకర్ర" అనే సామెతను ఉపయోగించడం మొదలు పెట్టారట. ఇదీ ఆ సామెత వెనకున్న కథ.





# कबीर के दोहे में सौंदर्य

SK. Rizwana

III. BSc (MSCS]

**1. पोथी पढि पढ़ि जग मुआ, पंडित भया न कोय ।**

**ढाई आखर प्रेम का, पढ़े सो पंडित होय ॥**

**अर्थ :-**

बड़ी बड़ी पुस्तकें पढ़ कर संसार में कितने ही लोग मृत्यु के द्वार पहुँच गए, पर सभी विद्वान न हो सके, कबीर मानते हैं कि यदि कोई प्रेम या प्यार के केवल ढाई अक्षर ही अच्छी तरह पढ़ ले, अर्थात प्यार का वास्तविक रूप पहचान ले तो वही सच्चा ज्ञाना।

**2. जाति न पूछो साधु की, पूछ लीजिये ज्ञान ।**

**मोल करो तरवार का, पड़ा रहन दो म्यान ॥**

**अर्थ :-**

किसी साधू से उसकी जाति न पुछो बल्कि उससे ज्ञान की बात पूछो। इसी तरह तलवार की कीमत पुछो म्यान को पड़ा रहने दो, क्योंकि महत्व तलवार का होता है न की म्यान का।

**3: काल करे सो आज कर, आज करे सो अब ।**

**पल में परलय होएगी, बहुरि करेगा कब ||**

**अर्थ:-**

कबीर दास जी इस दोहे में कहते हैं कि हमारा जीवन (शरीर) क्षणभंगुर है हमारे पास समय बहुत कम है, इसलिए जो काम कल करना है वो आज करो, और जो

आज करना है वो अभी करो, क्यूंकि पलभर प्रलय जो जाएगी फिर आप अपने काम कब करेंगे मृत्यु आने से पहले आप अपना जीवन जी लें।

**4. ऐसी वाणी बोलिए, मन का आप खोये ।**

**औरन को शीतल करे, आपहुं शीतल होए ॥**

**अर्थ:-**

इंसान को ऐसी भाषा बोलनी चाहिए जो सुनने वाले के मन को बहुत अच्छी लगे। ऐसी भाषा दूसरे लोगों को तो सुख पहुँचाती ही है, इसके साथ खुद को भी बड़े आनंद का अनुभव होता है।







**SK. Rizwana**

# తెలుగు భాషా సౌందర్యం

యస్. గౌతమి,
III B.Com(G).

తేనెలొలుకు భాష మా తెలుగు భాష. ఆ భాషా సౌందర్యం అర్థంలోనూ శబ్దం లోనూ ఉంటుంది. ఆ భాషలోని సౌందర్యాన్ని విడమరిచి చెప్పే పద్యాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి నాకు నచ్చిన 'ముక్కు'ను వర్ణించే పద్యాన్ని మీకు వివరిస్తాను.

నానాసూన వితాన వాసనల నానందించు సారంగ మే
లా నన్నొల్ల దటంచు గంధఫలి బల్ కాకందపంబంది, యో
షా నాసాకృతి బూని సర్వసుమన స్సౌరభ్య సంవాసియై
పూనెస్ ప్రేక్షణ మాలికా మధుకరీ పుంజంబు లిర్వంకలస్.

రామరాజ భూషణుడు రాసిన 'వసుచరిత్ర' లోనిదీ పద్యం. వసుచరిత్ర లోని కథా నాయిక 'గిరిక' ముక్కును వర్ణించే పద్యం ఇది. అయితే, ఈ పద్యాన్ని రాసింది మాత్రం నంది తిమ్మన. అతడు ఈ పద్యాన్ని రాసి రామరాజ భూషణుడికి ఇచ్చాడు అంటారు. అందుకే నంది తిమ్మనను ముక్కు తిమ్మన అని కూడా అంటారు.

ఇంతకీ ఈ పద్యం భావం ఏమిటి అంటే, పువ్వులలోని తేనెను తాగే తుమ్మెదలు సంపెంగ పూల దగ్గరికి వెళ్ళవట. దాంతో అలిగిన ఆ సంపెంగ పూవు అడవిలో ఘోరమైన తపస్సు చేసి, ముక్కు ఆకారాన్ని పొందిందట.

ముక్కుగా మారిన ఆ సంపెంగ అందమైన స్త్రీల మొహాలలో తిష్ట వేసుకుని కూర్చున్నదట. కూర్చొని ఆ 'సంపెంగ' ముక్కు అన్ని పుష్పాల సౌరభాలను పీలుస్తూ, ఇరుపక్కల తుమ్మెదల సమూహం వంటి కన్నుల మద్య గర్వంగా నిలుచున్నదట. అందుకే స్త్రీల ముక్కును వర్ణించేటప్పుడు 'సంపెంగ' లా ఉంది అంటారు.



# పొడుపు కథ

సుప్రియ,

II B.Com(G).

మెదడుకు పదునుపెట్టి ఆలోచనా ధోరణిని పెంచేవి పొడుపుకథలు. భాషా పటిమ కూడా దీనిలో వ్యక్త మవుతుంది. పొడుపు అంటే ప్రశ్న, విడుపు అంటే సమాధానం. అలాంటి ఒక పొడుపుకథ ఇప్పుడు మీకోసం -

**పొడుపు** - వంగ తోట నుండు, వరి మళ్ళలో నుండు,

జొన్న చేల నుండు చోద్యముగను,

తలుపు మూలనుండు, తల మీద నుండును

దీని భావమేమి తిరుమలేశ ?

**విడుపు :** ఈ పద్య పొడుపు కథను చదివి సమాధానం కోసం రకరకాలుగా ఆలోచిస్తాము. నిజానికి ఈ ప్రశ్నలోనే సమాధానం ఉంది. అదేంటో చూద్దాం -

'వంగ' అంటే వంకాయ తోటలోనే ఉంటుంది. 'వరి' మళ్ళలో అంటే వరి పంట మడుల లోనే ఉంటుంది. 'జొన్న' అంటే జొన్న కంకులు చేల లోనే ఉంటాయి. ఇక 'తలుపు'లు (doors) గదికి మూల లోనే కదా ఉంటాయి. 'తల' అయితే మన శరీరం పైనే ఉంటుంది కదా ! ఇదీ తిరుమలేశుని అడగ్గా చెప్పిన భావం.



# నాకు నచ్చిన పద్యం

ఇంద్రజ

II B.Com (G)

వేమన 17 వ శతాబ్దికి (1652-1730) చెందిన వాడు. ప్రజా కవిగా సుప్రసిద్ధుడు. ప్రజల సమస్యలను, మానవ మనస్తత్వాలను తన పద్యాలలో వివరించారు. మానవులలోని మూఢనమ్మకాలను నిరసించారు. ఎవరితో ఎలా మెలగాలి, సమాజంలో మనం నడచుకోవాల్సిన తీరును అరటి పండు వలిచి చేతిలో పెట్టినట్టు సులభంగా ఆటవెలది ఛందస్సులో వివరించారు. అవన్నీ మనకు అనుసరణీయాలు. ఆచరణ యోగ్యాలు. అలాంటి నాకు నచ్చిన పద్యమే ఇది.

**పద్యం:** ఇనుము విరిగెనేని ఇమ్మారు ముమ్మారు

కాచి అతుకవచ్చు క్రమముగాను

మనసు విరిగెనేని మరి చేర్చ రాదయా

విశ్వదాభిరామ వినురవేమ

**భావం :** ఇనుప వస్తువు ఎన్ని సార్లు విరిగినా దానిని నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద వేడి చేసి విరిగిన ముక్కలను అతికించవచ్చు. అదే కఠిన మైన మాటలతో మనసు విరిస్తే దానిని అతికించడం కుదరని పని. కాబట్టి ఎవరితో నైనా మాట్లాడేటప్పుడు ఆచి, తూచి మాట్లాడాలి. కొన్ని సందర్భాలలో మౌనమే సమాధానమవుతుంది. సమర్థంగా ఉపయోగించుకుంటే ఆ మౌనమే ఆయుధం కూడా అవుతుంది.



# PHOTO GALLERY




Dr, V.R. Jyotsna Kumari, Principal, addressing the Inaugural session of the Literary Forum on 21.01.2023




Dr. Kutumba Rao (Lecturer in English)




Escape Novel Review by Dr. G. Seshu, Lecturer in English






**Dr. K. Suresh Kumar, Lecturer in Telugu, giving a presentation on his research topic (Devadasi Vyavastha)**






**Dr. G. Srinivasulu ,Lecturer in English giving a presentation on his research topic**

**(Postcolonial Reading of Amitav Ghosh – A Select study)**






Lit. Forum Discussion about e – Magazine Cover Page




Book Review by Dr. K. Vijayakumari Lecturer in Hindi

# Students Presentation in Literary Forum







LITERARY FORUM
GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Main Rd, opp. Womens College, Sambasiva Pet,
Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.296113°
Long 80.44447°
04/02/23 04:48 PM GMT +05:30
Google


Govt.College for Women
GPS Map Camera
Guntur, Andhra Pradesh, India
7CWV+CJG, Main Rd, opp. Womens College,
Sambasiva Pet, Guntur, Andhra Pradesh 522001, India
Lat 16.296131°
Long 80.444449°
25/02/23 04:15 PM GMT +05:30
Google


INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
HELD ON: 04.02.2023(Saturday) 4 P.M to 5 P.M
VENUE : SEMINAR HALL
Events of the Day
• Book Review: ManjulaPadmanabhan Novel – 'ESCAPE'
By Dr. G. Seshu (Lect. in English)
• Students Poetry Recitations & Story Telling
Md. Zaveria (III B.A - CE)- 'Night' Poem
P. Jhansi (I B.A - SE)- 'Rain' Poem
Drakshavalli (I B.Sc - MPE) – Story


ఆహ్వానం
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), గుంటూరు
సాహిత్య వేదిక (LITERARY FORUM)
నేను - నా పరిశోధన
వక్త : డా. కె. సురేష్ కుమార్ (తెలుగు అధ్యాపకులు)
అంశం : దేవదాసీ వ్యవస్థ
వేదిక : సెమినార్ హాల్
తేదీ & సమయం : 25.2. 2023 (శనివారం)సాయంత్రం 4.00 గం. నుండి 5.00 గం. వరకు.


INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
HELD ON: 04.03.2023 (Saturday) 4 P.M to 5 P.M
VENUE : SEMINAR HALL
❖ Events of the Day
➢ Book Review: 'नसीरा शर्मा के उपन्यासों में चित्रित नारी की समस्याएं'
By Dr. K. Vijaya Kumari (Lect. in HINDI)
➢ Students Poetry Recitation & Story Telling
Sk. Rizwana (II B.Sc - MSCS) – Poetry
Sk. Sumayya(II B.A - HEP) – Poetry


INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
My RESEARCH FINDINGS
Dr. Ganta Srinivasulu (Lect. in English)
TOPIC : Postcolonial Reading of Amitav Ghosh - A Select Study
Venue : SEMINAR HALL
DAY & TIME : 17.03.2023 (Friday), 4 P.M to 5 P.M

# LaLit




## LANGUAGE & LITERATURE

*The e - Magazine*